
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 11, జులై 2024 | 16 పేజీలు

## రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు భేటీ అవ్వడం శుభపరిణామం



- రైతుబంధును 10 ఎకరాలకే పరిమితం చేయాలి
- శాసనమండలి చైర్మన్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడాను
- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాతవార్త : చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రెండు తెలుగు రాష్ట్రాలు సీఎంలు భేటి అవ్వడం శుభపరిణామమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన నివాసంలో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ విభజన సమస్యలపై పంతాలకు పోకుండా ఇరు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

9లో...



## జాడలేని గోదావరి జలాలు

2లో..

- చేసిన పనులకు బిల్లులు లేక చేతులెత్తేసిన గుత్తేదారులు
- నీళ్ళు లేక నిష్ప్రయోజనంగా మారిన నవాబ్‌పేట రిజర్వాయర్
- గుండాల మండలానికి దేవదుల మొండిచెయ్యేనా

గుండాల, ప్రభాతవార్త : నేతలు మారుతున్నా దేవాదుల ప్రాజెక్టు తలరాతలు మారడం లేదు. యేండ్లు గడిచిపోతున్నా దేవాదుల ప్రాజెక్టు కాలువలు అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. తీసిన కాలువలకు సీసీ లేకపోవడంతో పూడిక మట్టితో పూడకపోవడం కాకుండా పిచ్చిచెట్లతో నిండిపోయాయి. సాగునీరు లేక ఎడారి ప్రాంతంగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, ఆత్మకూరు మండలాల పరిధిలోని వ్యవసాయ రైతాంగానికి నీటి వనరులను రప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే మహోన్నత లక్ష్యంతో గత దశాబ్ధకాలం కింద నవాబ్‌పేట రిజర్వాయర్‌కు అంకురార్పణ జరిగింది.

2లో...

## ఆగని రేషన్ దందా



2 లో..

- సరఫరాలో నిబంధనలకు తూట్లు
- అధికారుల నిర్లక్ష్యం వల్లనే తరలిపోతున్న రేషన్ బియ్యం
- ప్రతినిధ్యం పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్న రేషన్ బియ్యం

నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త: ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న బియ్యం అధికారుల నిర్లక్ష్యం, సరఫరాలో నిబంధనలకు తూట్లు పొడవటం, కొంత మంది వినియోగదారులు డీలర్లకు అమ్మడంతదితర కారణాలతో ఎన్ని నిబంధనలు విధించినప్పటికీ రేషన్ దందా అక్రమాలను నియంత్రించలేక పోతున్నారు. ఈనెల 5న నల్లగొండ జిల్లా వాడపల్లిలో 22 టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని నేరేడుచర్ల మండలానికి చెందిన ముగ్గురు డీలర్లను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసిన విషయం విధితమే.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

పలు రికార్డుల పరిశీలన



మునుగోడు, 10జులై, ప్రభాతవార్త: మునుగోడు పోలీస్ స్టేషన్‌ను బుధవారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆకస్మిక తనిఖిలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ని పోలీస్ స్టేషన్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## తల్లికి ఆవేదన



- జిల్లాలో 60 శాతం సిజేరియన్ కాన్పులే
- కాన్పులు ప్రైవేటులో 47 శాతం పైనే

నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాత వార్త : కొన్నేళ్లుగా సాధారణ ప్రసవాల సంఖ్య భారీగా తగ్గిపోతోంది. వ్యాపార ధోరణిలో అవసరం లేకున్నా సీజీరియన్ కాన్పులు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మాతృమూర్తి ఆవేదనకు గురవుతుంది. జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతాలతో పాటు మరికొన్ని మండలాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు తక్కువగా జరుగుతున్నట్లు వైద్య శాఖ అధికారులు లెక్కలు తెలుపుతున్నాయి.

9లో...

# ఆగని రేషన్ దందా

మొదటి పేజీ తరువాయి...





ప్రభుత్వం రేషన్ అక్రమ దందాను అరికట్టడం కోసం వినియోగదారుల వేలిముద్రల నిబంధన విధించినప్పటికీ వీటిలో లొసుగులను గమనించి అ క్రమ దందాను కొనసాగిస్తున్నారు. వాడపల్లిలో పట్టుబడ్డ రేషన్ బియ్యం తరలింపులో కనీసం ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే బియ్యం బస్తాలను కూడా మార్చకుండా తరలించడం పట్ల బహిరంగంగా ఈ దందా కొనసాగుతుందడానికి, అంతేగాకుండా డీలర్లకు సరఫరా చేసే గోదాం నుండి ప్రతి వాహనానికి జీపీఎస్ అమర్చి వాహనాలను పంపిస్తారు కానీ వాడపల్లిలో పట్టుబడ్డ వాహనానికి జిపిఎస్ అమర్చకపోవడం ఈ అక్రమ వ్యాపారానికి అధికారుల అండ దండలు ఉన్నాయని నిదర్శనం. ఈ సంఘటన అనంతరం పోలీసులు జిల్లావ్యాప్త ంగా దాడులు నిర్వహించగా అక్రమంగా నిల్వ ఉన్న రవాణా చేస్తున్న రేషన్ బియ్యం స్వాధీనపరుచుకుంటున్నారు. ఈనెల 7న కోదాడ మండలం కాపుగల్లులో అ క్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఈనెల 8న మఠంపల్లిలోనిగృహంలో నిల్వ ఉంచిన 35 క్వింటాళ్ల బియ్యాన్ని, చిలుకూరు మండలం దూదియాతండాలో 16 క్వింటాళ్ల బియ్యాన్ని, ఈనెల 9న పాలకీడులో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వాడపల్లిలో రేషన్ బియ య్యం పట్టుబడ్డ సంఘటన తర్వాతే జిల్లావ్యాప్తంగా పోలీసులు దాడులు నిర్వహించడంతో ముందుగానే రేషన్ దందా అడ్డాలు పోలీసులకు తెలుసని మామూళ్లకు అలవాటుపడి చేయలేదని ప్రస్తుతం జిల్లా అధికారుల ఒత్తిడి పెరగడంతో దాడులు చేసి పట్టుకుంటున్నారని పలువురు ఆరోపిస్తునా న్నరు. సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటుపడి రేషన్ డీలర్లకు చేరకుండానే గోదాముల నుండి నేరుగా ఆ ంధ్ర ప్రాంతానికి లారీల్లో తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారే ఈ వ్యాపారాలను కొనసాగిస్తుండటం వలన ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కృష్ణపట్టె మండలాల నుండి అధికంగా అక్రమ రేషన్ దందా జరుగుతున్నట్లు సమాచారం. కొంతమంది వినియోగదారులు రేషన్ దుకాణాలలో వేలిముద్రలు వేసి రూ.6 నుండి రూ.10 వరకు డబ్బులు తీసుకొని ఆ బియ్యాన్ని డీలర్లకే ఇచ్చివేయడంతో ఈ దందా జరుగుతుంది. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అధిక ధరకు సన్నబియ్యం లాగా విక్రయిస్తుండటంతో అధిక లాభాలకు ఆశపడి ఈ దందాను జోరుగా కొనసాగిస్తున్నారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం దొడ్డు బియా య్యన్ని సరఫరా చేస్తుండటంతో ప్రజలు వీటిని వినియోగించుకోలేక పోతున్నారు. దీంతో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం నిరంతరంగా జరుగుతుంది. ప్రభుత్వం దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం సరఫరా చేసినట్లయితే ప్రజలు వినియోగించుకునే అవకాశం ఉన్నందున కొంతవరకు రేషన్ అక్రమ వ్యాపారాన్ని అరికట్ట వచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ పవార్

మొదటి పేజీ తరువాయి...






పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మండలంలోని గ్రామాలు నేరాల పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా నమోదు అయిన కేసులను ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలన్నారు. పరిష్కరించదగ్గ కేసులను స్టేషన్‌లోనే పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సరైన న్యాయం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఏ.వెంకటయ్య, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# జాడలేని గోదావరి జలాలు

మొదటి పేజీ తరువాయి...

ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వం, నేతల నిర్లక్ష్యంతో దశాబ్దాలు గడిచిపోతున్నా గుండాల మండల వ్యవసాయ రైతాంగం దిశ మాత్రం మారడం లేదు. చొక్కారావు దేవదుల ప్రాజెక్టు, ఫేజ్ త్రీ ప్యాకేజ్ 7 కింద నవాబ్‌పేటలో 0.442 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించారు. ఇది సకాలంలో నిర్మిస్తే 53,400ల ఎకరాల సాగుభూమి సేద్యంలోకి వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి నిధుల లేమితో దశాబ్దాలు గడుస్తున్నా నేటికి అనేకమంది రైతులకు కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లించని సంఘటనలు అనేకం ఉన్నాయి. పరిహారం అందకపోవడంతో బాధిత రైతులు తమ భూ ముల నుంచి కాలువలు తవ్వకుండా అడ్డుకోవడంతో కాలువ నిర్మాణాలు మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయాయి. 252.50 కోట్ల అంచనా విలువతో 2009 అక్టోబర్ చివరి మాసంలో పనులు చేయడానికి గుత్తేదారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. సదరు పనులను 48 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. కాగా .. కాలపరిమితిని సవరిస్తూ మరో రూ.24కోట్ల అంచనా వ్యయాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దేవాదుల ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులను మార్చి 31, 2024 లోపు పూర్తి చేయాల్సి ఉంది. ప్రభుత్వం కేటాయించిన 286.02కోట్ల నిధుల్లో 31.73కోట్ల విలువ చేసే పనులు చేయాల్సి ఉంది. ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి పెద్ద దిక్కు అయిన నవాబ్‌పేట రిజర్వాయర్ దశాబ్దాలు గడుస్తున్నా కాలువ నిర్మాణం పూర్తిగాకపోవడవే కాకుండా రిజర్వాయర్‌లోకి వచ్చే ప్రధాన కాలువను సైతం అసంపూర్తిగానే అవ్వడంతో వచ్చిన నీరు వచ్చినట్లే వృధాగా పోతుంది. ఫలితంగా నిండు జలాశయాలతో కళకళలాడాల్సిన రిజర్వాయర్ నేడు త్రాగునీరు లేక బోసిపోతుంది. ఇదిలా ఉండగా ... ఈ రియర్వాయర్ నిర్మాణం పూర్తి చేసే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల మండలంలో 27.769 ఆత్మకూరు (ఎం) మండలాల్లో 1932 ఎకరాల్లో, మోత్కూరు మండలంలో 1476 ఎకరాల్లో, దేవరప్పుల మండలంలో 13,220 ఎకరాలు, లింగాలఘనపురం మండలంలో 11వేల ఎకరాల ఎకరాలకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ కాలువ నిర్మాణంలో గుండాల, మోత్కూరు, ఆత్మకూరు మండలాల పరిధిలో భూసేకరణలో 1034 ఎకరాలు సేకరించాల్సి ఉండగా 1021 ఎకరాలు సేకరించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మొత్తం సేకరించాల్సిన భూమిలో 611 ఎకరాలు ఉండగా, ప్రస్తుతం 520 ఎకరాల్లో సేకరించి బాధిత రైతులకు పరిహారం చెల్లించగా, మరో 91 ఎకరాల భూములు కోల్పోయే పరిహారం చూపించాల్సి ఉంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు ప్రారంభించి యేండ్లు గడిచిపోతున్నా కాలువల నిర్మాణాలు అసంపూర్తిగానే అర్ధాంతరంగా మధ్యలోనే ఆగిపోవడంతో పిచ్చిచెట్లు, ఒంద్రుమట్టితో నిండిపోయి నిరూపయోగంగా మారాయి. యాదాద్రి జిల్లాలో ప్రధాన కాలువ 10 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా 9 కిలోమీటర్లు మాత్రమే తవ్వగలిగారు. పుట్టకాలువ కింద 33 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా కేవలం 20 కిలోమీటర్లు తవ్వి చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు చేతెలేత్తెస్తున్నారు. ప్రభుత్వం చుట్టూ పెండింగ్ బిల్లుల కోసం చెప్పులరిగేలా తిరిగినా ... ప్రయోజనం లేకుండా పోవడంతో పనులు చేసిన గుత్తేదారులు సైతం న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ... మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నవంబర్ 03,2017న గుండాల మండలానికి త్రాగునీటి జలాశయాలను వదిలారు. మరోమారు సెప్టెంబర్ 23, 2019న మాజీ పంచాయతీరాజ్‌మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సాగునీటి జలాశయాలను వదిలారు. అయినా నేటికి గుండాల మండలంలోని చెరువు కుంటల్లోకి సాగునీటి కాలువలు అసంపూర్తిగానే నిర్మించడంతో వచ్చిన నీరంతా వచ్చినట్లే వృధాగా ప్రవహిస్తుంది. నేతలు మారుతున్నా ... అధికారుల అలసత్వంతో పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిర్మాణ పనులు సకాలంలో నిర్మానానికి నోచుకోకుండా పోతుండడంతో ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి నీటి వనరులులేక అన్నమో రామచంద్ర అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలంకు ముందే అసంపూర్తిగా ఆగిపోయిన కాలువల






నిర్మాణాలకు ఎన్ని నిధులు అవసరం ఉంటాయో పక్కా ప్రణాళికలతో బడ్జెట్ నివేదికలు తయారు చేసి ప్రభుత్వాన్ని పంపించి ఏ లక్ష్యంతో అయితే రిజర్వాయర్‌ను నిర్మించారో అదే ఆశయానికి అనుగుణంగా కాలువలను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వర్గీయ మాజీముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో అప్పటి సాగునీటి శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సారథ్యంలో ఈ రిజర్వాయర్ నిర్మాణానికి పునాది పడింది. యేండ్లు గడుస్తున్నా ఈ రిజర్వాయర్ దశాదిశా మారకపోతుండడంతో కోట్లు ఖర్చు చేసినా ఆశించిన లక్ష్యం నెరవేరకుండానే పోయింది. ఇదిలా ఉండగా గత యాసంగి సీజన్‌లో త్రాగునీరు లేక చేతి అంది వచ్చిన పంటలు చిరుపొట్ట దశకు వచ్చిన పంటలను కాపాడేందుకు తక్షణమే గుండాల మండలానికి దేవదుల ప్రాజెక్టు నీటిని వదలాలని సాక్షాత్తు ఇరిగేషన్ మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినప్పటికి అధికారులు హడావుడి చేసి చేతులు దులుపుకున్నారే తప్ప క్షేత్రస్థాయిలోకి సాగునీటిని విడుదల చేసిన దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదు. ఇప్పటికైనా పాలకులు అసంపూర్తిగా ఆగిపోయిన దేవాదుల ప్రాజెక్టు కాలువల పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలి

: సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్




*బీబీనగర్, జూలై 10 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలను ప్రైవేటీకరణ చేయొద్దని, బడ్జెట్‌లో నిధులు పెంచి స్కీంలను మరింత బలోపేతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్కీం వర్కర్ల దేశ వ్యాప్త నిరసనల్లో భాగంగా బీబీనగర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను తహశీల్దార్ శ్రీధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. స్కీంల పట్ల నిర్లక్ష్యం ఆపాలని, స్కీంల ప్రైవేటీరణ ఆపాలన్నారు. స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్కీంలకు సంబంధించిన అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, ఉపాధి హామీ ఎన్‌హెచ్‌ఎంలోని రెండో ఎఎన్‌ఎంలు, ఐకెపి విఓఎలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీంల్లో దేశ వ్యాప్తంగా పనిచేస్తున్నారన్నారు. ఇందులో ఒక కోటి మంది మన రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు గత 45 స.ంరాలకు పైగా పనిచేస్తున్నాన్నారు. వీరిలో అత్యధికులు మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. వీరికి చట్టబద్ద సౌకర్యాలు కల్పించకుండా నేటికీ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల ఇపంచాలని, స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని తీర్మాణం చేసిందన్నారు. ఈ నిర్ణయం జరిగి పదేళ్లు దాటినా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ధనమ్మ, శోభారాణి, సునిత, జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు పాశం బాలయ్య, పద్మ, తిరుమల, అరుణ, రాజ్యలక్ష్మి, కనకదుర్గ, రేణుక, విశాల, అనూష తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెల మృతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామానికి చెందిన పబ్బాల రమేష్ వ్యవసాయ బావి దగ్గర విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్టు తెలిపారు. వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని విద్యుత్ అధికారులు, ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు.

## ఆకతాయి వేధింపులకు గురై యువతి ఆత్మహత్య

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*



ఆకతాయిల వేధింపులకు తాళలేక మనస్థాపానికి గురై యువతి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు కొత్త రామలింగం కూతురు కొత్త కళ్యాణి(18) ప్రైవేటు ఉద్యోగం చేస్తుంది. కుక్కడం గ్రామ



పంచాయతీ పరిధిలోని చింతలగూడెం గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మన పోయిన మధు అనే ఇరువురు కళ్యాణిని గత కొంతకాలంగా మానసిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆకతాయిలు ఈనెల 6న కళ్యాణ్‌కి ఫోన్ చేసి వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియాలోని ఫోటోలను స్టేటస్‌గా పోస్ట్ చేస్తామని వేధింపులకు గురిచేశారు. ఆకతాయిల మానసిక వేధింపులకు భరించలేక కొత్త కళ్యాణి కుక్కడం గ్రామంలోని తన నివాసంలో కలుపుమందు సేవించి ఆత్మ హత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు పాల్పడిన కళ్యాణిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ సంకల్ప ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న కళ్యాణి ఈనెల 9న మృతి చెందింది. మృతురాలి తల్లి దండ్రులు కొత్త రజిత రామలింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గులపల్లి ఎస్ఐ జి.శోభన్‌బాబు తెలిపారు. నల్ల గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వ హించిన అనంతరం అంత్యక్రియల నిమిత్తం తల్లిదండ్రులకు అప్పగించారు.

# బండాలేమూర్-పొర్లగడ్డ తండా రోడ్డు అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 10 ప్రభాతవార్త*



బండ లేమూరు-పొర్లగడ్డ తండా రోడ్డులో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని బండలేమూరు మాజీ సర్పంచు పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. బండలేమూరు- పొర్లగడ్డతండా రోడ్డు ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులోని ఇబ్రహీంపట్నం, మంచాల, నారాయణ పురం, గట్టుప్పల్, చౌటుప్పల్, మర్రిగూడ మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలకు రహదారిగా ఉందన్నారు. ఈ రోడ్డు వెంట ఆర్టీసి బస్సులు సైతం నడుస్తున్నాయని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డును వెంటనే నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. గత ప్రభుత్వం తాత్కాలిక నిర్మాణం కింద రూ.24 లక్షలను మంజూరు చేయగా అసంపూర్తిగా నిర్మాణ పనులు సగంలోనే నిల్చిపోయాయన్నారు. దీంతో రహదారిలో రాకపోకలు సాగించలేక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు సక్రమంగా లేదని సాకు చూపి ఆర్టీసి అధికారులు బస్సు సర్వీసును నిలిపివేస్తామని చెబుతున్నారని, బస్సు సర్వీసును నిలిపివేస్తే గిరిజన ప్రజలు ఇబ్బందులకు గురౌతారని దుద్య నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించలని కోరారు.

## రాచమల్ల సంతోష్ పాదయాత్రకు ఘన స్వాగతం

*చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త*



గత పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి రఘునందన్‌రావు భారీ విజయం సాధించడంతో అతడి మిత్రుడు రాచమల్ల సంతోష్ మిత్రబృందం పటాన్ చెర్వు నుంచి విజయవాడ వరకు పాదయాత్ర చేసి కనకదుర్గ అమ్మవారికి మొక్కలు తీర్చుకునేందుకు వెళ్లిన సందర్భంగా బుధవారం చౌటుప్పలో బృందానికి బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బందారపు లింగస్వామి, రామనగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పాలకూర జంగయ్య, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, వనం ధనుంజయ్య, రాదారపు సత్తయ్య, లగ్గోని పాండు, మిర్యాల రవి, కడగంచి శ్రీనివాస్, తేలుకుంట్ల శ్రీధర్, బుడ్డ సురేష్, గోశిక నరసింహా, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, తూర్పునూరి దయాకర్, మందుల బీరప్ప తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం స్థానిక 16వ వార్డులో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువల నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. పనులను వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, కానుగుల వెంకటయ్య, ఆవుల ఏసు, ఎండి.కలీల్, శ్రీశైలం, రాకేష్‌రెడ్డి, వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామ విఆర్ఎగా విధులు నిర్వహించిన కడారి అంజయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బిఎన్.రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశంలు ఆయన చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామంటూ తమవంతు సహాయంగా కౌన్సిలర్ మల్లేశం సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను బిఎన్.రెడ్డి చేతుల మీదుగా మృతుని కుమారుడు శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊదరి నర్సింహా, మాందోరి సురేష్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము లక్ష్మయ్య, బండమీది ఎల్లయ్య, గ్రామస్తులు బాతరాజు దశరథ తదితరులున్నారు.

## భగవద్గీతా పారాయణం

*చౌటుప్పల్, జూలై 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విద్యానగర్‌లో సర్వేజనా సుఖినో భవంతు ఫౌండేషన్ ఆద్వర్యంలో బుధవారం బగవద్గీతా పారా యణము మాతా సరోజిని దేవి పారాయణం చేసి వినిపించారు. అలాగే ప్రతి ఇంట్లో ఒక భగవద్గీతా పుస్తకము ఉండా లన్నారు. నేటి పిల్లలను భగవద్గీత చదవడం నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొండ పాండు, యోగా సాధకులు ధనలక్ష్మి, ముటుకుల్లోజు నీరజ. పోలోజు శ్రీలత, శోభారాణి, మాధవి తదితరులున్నారు.




# కోదాడలో 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి భూమిపూజ

*కోదాడ ప్రభాతవార్త: జూలై 10, ప్రభాతవార్త:*
యువతలో జాతీయ భావం పెంచేందుకు ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అని పలువురు ప్రముఖులు అన్నారు. బుధవారం పట్టణంలోని వాయల సింగారం రోడ్‌లో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ కోదాడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి ఐవిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాడు దేశ రక్షణ కోసం సైన్యంలో ఉండి దేశాన్ని కాపాడిన సైనికులు నేడు ఉద్యోగ విరమణ చేసి ఐవిఓ ద్వారా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయడం ప్రశంసనీయం అన్నారు. ప్రధానంగా యువతలో జాతీయ భావం కొరవడుతుందని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాలతో యువతలో కదలిక వస్తుందన్నారు. 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణంతో కోదాడ పట్టణం దేశంలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందన్నారు. మాజీ సైనిక అధికారి మధు సూదన్ రావు మాట్లాడుతూ.. ఐవిఓ లక్ష్యం సమాజ సేవ అని, ఈ ఆర్గనైజేషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. భూమి పూజకు హాజరైన మాజీ సైనికులతో పాటు పలువురు ప్రముఖులను ఐవిఓ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య జయంతి



సందర్భంగా కోదాడలోని గోపయ్య విగ్రహానికి పూలమాలలు ఉజ్జిని రవీందర్ రావు, కేరళ స్టేట్ అధ్యక్షులు దివాకర్, సౌత్ జోన్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ సీఐ రాము, ఫ్యాట్రాన్స్, జగని ప్రసాద్, శారద, షేకు రమేష్, లక్ష్మీ, కళ్యాణి, వెంపటి ప్రసాద్, స్థల దాత కత్తి, భగత్, నాగు, బండి రంగా, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దతు ధర క్వింటాల్‌కు మూడు వేలకు పెంచాలి

*నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:*



బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు నడిగూడెం మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వరికి మద్దతు ధర క్వింటాలుకు రూ.3వేలుకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యవసాయ కార్మిక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాణాల అబ్రహం ఉన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

*మునగాల ప్రభాతవార్త:*




డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి గత పదేళ్లుగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు పూనుకుంటుందని ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్‌లు అమలు చేస్తామని బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది అని, కార్మికులకు నష్టదాయకం చేసి ఈ లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, రైతు సంఘం మండల నాయకులు వెంకటాద్రి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకన్న, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వాణి, అనిత, వనిజ, మధ్యాహ్న భోజన కార్మికులు బి.మంగమ్మ, జి.ధనమ్మ, ఎస్.లింగమ్మ, ఐకెపి విఓఏ ఉమారాణి, సామ్రాజ్యం, చిన్న సైదులు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వర్కర్స్, గురువమ్మ, ఉదయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మొక్కలు నాటాలి

*చిలుకూరు, జూలై 10 ప్రభాతవార్త :*



ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రతి ఇంటికి మొక్కలు నాటాలని జిల్లా మత్స్య శాఖ అధికారి, మండల పరిషత్ ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో గిరిబాబు, ఏపివో నిర్మల, గ్రామ కార్యదర్శి షరీఫ్‌ద్దీన్, జూనియర్ అసిస్టెంట్ దర్గయ్య, జిపి, ఉపాధిహామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వాసవి క్లబ్‌కు ఇంటర్నేషనల్ స్టార్ క్లబ్ అవార్డు

*కోదాడ ప్రభాతవార్త:*
కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు ఇంటర్నేషనల్ స్టార్ క్లబ్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలులో ఏడాదికి ఒకసారి జరిగే వాసవి క్లబ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కోదాడ నుండి వంగవీటి నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సేవలను గుర్తించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ స్టార్ క్లబ్ అవార్డును అందించారు. భవిష్యత్తులో క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కాగా అవార్డు అందుకోవడం పట్ల వాసవి క్లబ్ 104 గవర్నర్ రాచర్ల కమలాకర్, ఐఈసీ వంగవీటి వెంకట గురుమూర్తి, కోదాడ



క్లబ్ సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, కోదాడ పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ ఆఫీసర్లు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఖాతాదారులు మెరుగైన సేవలు వినియోగించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 10:*



ఖాతాదారుల మెరుగైన సేవలు ఉపయోగించుకోవాలని హాలియా పోచంపల్లి బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ వి.ఎస్. కుమార్ కాసర్ల అన్నారు. బుధవారం బ్రాంచ్‌లో నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో అయన మాట్లాడుతూ బ్యాంకులో డిపాజిట్, లాకర్లు రుణాలు, వంటి సదుపాయాలు, కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీంలు వినియోగించుకోవాలని అన్నారు. వివిధ రకాల డిపాజిట్ల మీద అనిన బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయ్ అని ఖాతాదారులు వినియోగించుకోవాలని అన్నారు. సమావేశంలో బ్యాంక్ అడిటర్ జంగయ్య, సిబ్బంది మోహనాచారి, రవీందర్‌రెడ్డి, వెంకన్న, పవన్, శాహీన్, బాలు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె సుధాకర్ మరణం ఏఐటీయూసీకి తీరని లోటు

**-శ్రీనివాసరావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి**

*అనంతగిరి ప్రభాతవార్త:*
అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామంలో కోదాడ మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రచార కార్యదర్శి పల్లె సుధాకర్ ఆకస్మిక మరణం కార్మికులకు తీరని లోటని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన సుధాకర్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రేపూరి వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి ఎండీ.నయూమ్ ఖాన్, కోశాధికారి ఎండీ.మక్బుల్, ఉప కోశాధికారి సంజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తాహిర్, అంకతి రమేష్, వెంకటేశ్వర్లు, మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం : గన్నా

**చిలుకూరు, జూలై 10 ప్రభాతవార్త :** ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సిపిఐ భవన్‌లోజరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాటి నుండి నేటి వరకు ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో రాష్ట్రంలో ప్రజా హక్కులను సాధించుకున్నామన్నారు. భవిష్యత్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి సాహెబ్ ఆలీ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, కొండా కోటయ్య, చెపూరి కొండల్, రెమిడాల రాజు, సంద్యాల రామిరెడ్డి, కాంపాటి వెంకటయ్య, చిలువేరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమపథకాలు

**- కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే**

*పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అందచేస్తామని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోగల ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన మహిళలకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలులోకి తీసుకవచ్చిందన్నారు. సంక్షేమ పథకాల అమలుకోసం రాజకీయాలకు చోటులేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి పేదవాడు లబ్ధిపొందాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. పేదలపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మీ పథకం కోసం



దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు చెక్కులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం హయాంలో పథకాల అమలులో వివక్ష ఉండబోదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరూ లబ్ధిపొందడమే ధ్యేయం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిపొందేందుకు లబ్ధిదారులు ఎవరూ లంచాలు ఇవ్వకూడదని సూచించారు. ఎవరైనా లంచాలు అడిగినా అవినీతికి పాల్పడినా తనదృష్టికి తీసుకరావాలన్నారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరు మార్పును ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎన్ఆర్ఐ శరత్‌చంద్ర, ఏఆర్ఐ రాకేష్, జలగం కుమార్, జి.ఆదినారాయణ, గోనె మహేందర్‌రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, బొమ్మగాని భాస్కర్, నలమాస రమేష్, భూమ రంగయ్య, పోగు శ్రీనివాస్, లావుడ్య భాస్కర్, గాదెపాక భాస్కర్, బండిపెల్లి మణెమ్మ, మాదాసు హరీష్, ఐలష్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

*జనగామ కలెక్టరేట్, జూలై 10 ప్రభాతవార్త :*



తెలంగాణ ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ తరుపున జనగామ మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్, జనగామ జిల్లా టీఎన్‌జీఓఎస్ ఔట్ సోర్సింగ్ యూనియన్ జాయింట్ సెక్రటరీ అన్నం సత్యపాల్ బుధవారం జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం సత్యపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ల విధులు, బాధ్యతలకు భిన్నంగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల ఆపరేటర్ల విధులు తామే బాధ్యతలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా మున్సిపాలిటీ కంప్యూటర్ ఆపరేటర్లమైన మేము పట్టణ ప్రగతి, స్వచ్ఛభారత్, హరితహారంతోపాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలతోపాటు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో కూడా ఎన్నికలలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించామన్నారు. ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాలు మున్సిపాలిటీల ద్వారా నిర్వహించబడుతున్నాయని, అనేక కార్యక్రమాలకు సంబంధించిన రిపోర్టులు, కార్యాలయ నిర్ణీత సమయంతో సంబంధం లేకుండా అడిగిన వెంటనే తయారుచేసి పంపించడం జరుగుతుందన్నారు. కానీ ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లమైన తమకు నిర్ణీత వయోపరిమితి దాటిపోయినందున వయసు రిత్యా ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత లేదని మా వేతనాలలో ఇఎస్ఐ ప్రయోజనం కోల్పోయామన్నారు. అందుచేత తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆరోగ్యభద్రతకై ఆరోగ్యభీమా వంటి పథకాలు అమలుచేయాలని, అలాగే మున్సిపల్, కార్పోరేషన్లలో కంప్యూటర్ ఆపరేట్ల పేరుతో విధులు నిర్వహిస్తున్న మా కేటగిరిని గతంలో ఔట్‌సోర్స్ సిబ్బందికి వేతనాల చెల్లింపుకొరకు చేసిన జీఓలలోని డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు కాకుండా సిస్టం ఏదేని ఒక నూతన పోస్టు క్రియేట్‌చేసి మున్సిపల్, కార్పోరేషన్లలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లమైన తమకు ప్రభుత్వం నాడుజారీచేసిన జీ.వి.ఎంఎస్ నెం.970ఫైనాన్స్ అనుసరించి నెలకు రూ.36,140 వేతనం చెల్లించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## స్నేహబాంధవ్యాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**- రూ.6.80లక్షలు ఎఫ్‌డి బాండ్ అందచేత**

*జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :*



నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో స్నేహానికి విలువ లేకుండా బంధాలకు బాధ్యత లేకుండా ఉన్న ఈ సమాజంలో ఒకే కడుపున పుట్టక ఎ్టెంటా అన్నదమ్ముల వలే కలిసి ఉన్న ఆ స్నేహితులందరూ ఆ కుటుంబానికి ధైర్యంగా ఉండి వారి మంచిచెడులను, కుమారుడి చదువులకు అవసరమయ్యే ఖర్చులను కూడా చూసుకుంటామని భవిష్యత్‌లో కూడా వారికి ఎటువంటి కష్టంరాకుండా మేమందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. జనగామలోని శాలసంఘంలోని కొండా నర్సింహులు 45సంవత్సరాల వయసులోనే అనారోగ్య కారణాల వల్ల అంతిమ లోకాలకు వెళ్లి కుటుంబానికి మిత్రులందరిని శోకసంద్రంలో ముంచాడు. పట్టణంలోని శిశుమందిర్‌లో 1993-94సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కొండా నర్సింహులు అనారోగ్య కారణాల వల్ల అంతిమలోకాలకు వెళ్లి వారి కుటుంబానికి వారి కుమారుడికి తీరని బాధను మిగిల్చారు. అలాంటి పరిస్థితుల్లో చిన్ననాటి స్నేహితులు వారియొక్క స్నేహా బాంధవ్యాన్ని చాటుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబాన్ని ఆదుకోవడానికి బుధవారం చిన్ననాటి మిత్రులు పదిమంది కలిసి ఆ కుటుంబానికి వారి కుమారుని విద్య గురించి చేయూత కోసం రూ.6.80లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుమారుడు, భార్యకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు జైనరమేష్, తమ్మిశెట్టి సతీష్, కందుకూరి రాజు,టి. రమాకాంత్, ప్రసాద్, జి.కృష్ణ, అల్లాడి రామకృష్ణ, మాధారపు రవి, గంగిడి విజయభాస్కర్, ఎం.ప్రశాంత్, పి.శ్రవణ్, ప్రతాప్‌రెడ్డి, పాముకుంట్ల ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె వర్ధంతి

*పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె 173వర్ధంతి సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు రాపోలు రాము ఆధ్వర్యంలో బుధవారం లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జిరాజు, ఉపాధ్యక్షుడు గుడికందుల నాని,ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన అశోక్, కోశాధికారి చిలుముల్ల బాబు, రాపోలు లక్ష్మణ్, బొమ్మగాని ప్రదీప్, వర్ధమన్ శ్రీనివాస్, సోమన్న, సతీష్, మహేష్, రమేష్,రమణశ్రీ సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి వేలం వాయిదా

*రఘునాథపల్లి, జూలై 10 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడివేలం వాయిదా వేసినట్లు మండల స్పెషల్ ఆఫీసర్‌రాజేందర్ తెలిపారు. గత సంవత్సరం అంగడివేలం 30లక్షలకు గందే ప్రవీణ్ అంగడి వేలాన్ని దక్కించుకొని సంవత్సరంపాటు కొనసాగించారు. మొన్నటివరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అంగడి వేలాన్ని వాయిదా వేశారు. బుధవారం మండలకేంద్రంలోని కమ్యూనిటి హాల్‌లో జరిగిన అంగడి వేలాన్ని స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు సమక్షంలో నిర్వహించగా సీక్రెట్ టెండర్‌లో అధికారులు ప్రకటించిన వేలం కంటే తక్కువ కోట్ చేయడంతో అధికారులు ఓపెన్ టెండర్ నిర్వహించారు. అధికారులు నిర్వహించిన అప్సెట్ ప్రైస్ కంటే తక్కువ వేయడంతో అధికారులు ఈనెల 15వ తేదీకి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన డీపవో

*బచ్చన్నపేట, జూలై 10 ప్రభాతవార్త :*



మండలం లోని తమ్మడపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న తల్లులు,బాలింతలు 3నుంచి 6సంవత్సరాల పిల్లలకు అందుతున్న అంగన్‌వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహార లోపం అతి తీవ్ర పోషకాహారం లోపం గల పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న సేవలను పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామప్రజలు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. అలాగే గ్రామంలో గల నర్సరీ, తడి చెత్త పొడిచెత్త డంపింగ్ షెడ్‌ను ఎంపీడీఓతో కలిసి పరిశీలించారు.

## ముత్తినేని వీరయ్యను కలిసిన పెరికసంఘం నాయకులు

*బచ్చన్నపేట, జూలై 10 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన ముత్తినేని వీరయ్యను పెరుకసంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బుధవారం ఆయన మలక్‌పేటలోని వికలాంగుల కార్పోరేషన్ భవనంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జనగామ జిల్లా పురగిరి క్షత్రియ పెరికసంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రాష్ట్ర పురగిరి క్షత్రియ పెరికసంఘం ఉపాధ్యక్షులు ముత్తినేని ఉపేందర్, జిల్లా పెరిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

..ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్

**చండూరు,10జులై,ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం చండూరు ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీ కృష్ణ ,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నవీన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సమస్యలకు నిలయాలుగా మారాయని, విద్యార్థులకు సరిపడా మంచినీరు.మరుగుదొడ్లు,బెంచీల సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి ప్రహరీ గోడ లేకపోవడంతో కుక్కలు,పందులు ఇతర జంతువులు వచ్చి విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉన్న పాఠశాలలో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేదని ,అధికారులు అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని ,ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,పాఠశాలలకు



నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని అన్నారు.పాఠశాలలో సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆంధోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్,మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కొండ్రెడ్డి సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్, పవన్,సాయి, సైదులు, చందు, రవి, పండు, మహేష్, లింగస్వామి, చరణ్,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునుగోడు,10జులై,ప్రభాతవార్త:**



మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మాటి రాములు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు ముదిరాజ్ రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి,వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితోనే బాధలో ఉన్న కుటుంబాలకు తోచినంత సహాయం చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలువేరు సుదర్శన్,రావిరాల కుమారస్వామి, ఎరసాని యాదయ్య, దుబ్బ ప్రభాకర్, దొమ్మాటి లింగస్వామి, రేవెల్లి సైదులు,తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**మునుగోడు,10జులై,ప్రభాతవార్త:**



మండలంలోని చీకటిమామిడిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ అనంత లింగమ్మ, మాజి ఎస్ఎంసి చైర్మన్‌లు జీడిమడ్ల లింగయ్య,పాఠశాల దాత తేలుకుంట్ల ధనలక్ష్మి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గాదరి పారిజాత, నంద ధనలక్ష్మి,బీరవోలు జ్యోతి, గొడ్డేటి నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు యాదమ్మ,నూర్జహాన్, శ్రీను,ధనలక్ష్మి,చంద్రరేఖ,అంగన్వాడీ టీచర్ విజయ, పిఏసిఎస్ మాజి డైరెక్టర్ తాటికొండ సైదులు, వివోఏ రామసహాయం లలితరెడ్డి,దూదిమెట్ల నరసింహ, గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఇవ్వాలి

..బండ శ్రీశైలం



**మర్రిగూడ,10జులై,ప్రభాతవార్త:** కౌలు రైతులకు రుణం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మర్రిగూడ మండల పరిధిలోని తుమ్మడపల్లి,తిరుగండ్ల పల్లి గ్రామాల్లో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రుణమాఫి ప్రభుత్వం అందజేయాలని అన్నారు.వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగు చేసే రైతులకు వయసుతో నిమిత్తం లేకుండా రైతు భీమా, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.యాదయ్య, కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, చెల్లం ముత్యాలు, కాగు వెంక టయ్య, శిరసవాడ జంగయ్య,శిరసవాడ చిన్న జంగయ్య, వడ్లకొండ ఎల్లయ్య, జంగయ్య, మల్లయ్యయ, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా మంగ్యనాయక్ జన్మదిన వేడుకలు

**కొండమల్లేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:**



యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడావత్ మంగ్యనాయక్ జన్మదిన వేడుకలను బుధవారం మన కార్యాలయం - మనందరి కార్యాలయంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయేభిలాషులు మంగ్యనాయక్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, మాజీ ఎంపీటీసీ జాగటి సుమలతభాస్కర్, ఏకుల సురేష్, కూర సిద్దు, బచ్చనబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఇస్లావత్ సురేష్, రమేష్ నాయక్, యాదగిరి, బద్దునాయక్, శంకర్,అంజి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**చందంపేట,10జులై,ప్రభాతవార్త:**



చందంపేట మండలంలోని గువ్వలగుట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రమావత్ రఘు సతీమణి సైదమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ బుధవారం దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో వారి స్వగృహానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారితోపాటు మండల మాజి ఎంపిపి గోవిందు, నూరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య,హన్మనాయక్,తదితరులు ఉన్నారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**చింతపల్లి,10జులై,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు అధ్యాపకులు మల్లికేడి రామ్ చందర్జీ మహాశ్వేతాదేవి-కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా బుధవారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ రామ్ చందర్జీని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నిసాబేగం, యతీష్ కుమార్, గౌతం బాబు, ఆంజనేయులు, వెంకన్న, దోరతి, ఉషారాణి, శశిరేఖ, గిరిజకుమారి, సృజన, ఉమాదేవి, విజయ్ కుమార్, భార్గవ్, సంజీవరెడ్డి,సరిత,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌సరఫరా నిలిపివేత

**కట్టంగూర్,జూలై 10,ప్రభాతవార్త**

మండలంలోని అయిటిపాములలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి ట్రాన్స్‌కో ఆర్.యన్.జె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా అయిటి పాముల సబ్‌స్టేషన్ పరిధిలో అయిటిపాముల, రసూల్‌గూడెం, రామచంద్రా పురం, గంగదేవిగూడెం, మారెమ్మగూడెం, మార్తవారిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నారాయణాద్రి, జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేత

చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త:



చిట్యాల రైల్వే స్టేషన్‌లో నారాయణాద్రి, జన్మభూమి, శబరి, డెల్టా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ భారతీయ జనతాపార్టీ జిల్లా నాయకులు నాయకుడు చికిలంమెట్ల అశోక్ రైల్వే డిఆర్ఎం రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ వెళ్ళేందుకు లోకల్ ట్రైన్లు నడపాలని ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం చిట్యాల రైల్వే స్టేషన్‌లో ఆపాలని, ఉరుమడ్ల రోడ్డులో ఉన్న రైల్వే గేట్‌ను తొలగించి ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని వినతి ద్వారా కోరారు. హైవే రోడ్డు నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రోడ్డు వెంట వీధిలైట్లు వేయాలని, సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండమల్ల రాములు, దాసరి వెంకటేశ్వర్లు, బొప్పని హరిబాబు, చెరుకూరి బాలకృష్ణ, నలావత్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ చోరీ

నార్కట్‌పల్లి, జూలై 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామ పంచాయితీకి చెందిన ట్రాక్టర్ చోరీకి గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎనుగుల దోరి గ్రామపంచాయితీలో పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ (టిఎస్05యుఇ1157), ట్రాలీ (టిఎస్05యుఇ4801)ని ప్రతి రోజు లాగే గ్రామంలోని పంచాయితీ కార్యాలయం ఆవరణలో నిలిపిన పారిశుధ్య సిబ్బంది బుధవారం తెల్లవారుఝామున గ్రామంలోని చెత్తను తరలించడానికి తీయాలని చూడగా అక్కడ ట్రాక్టర్ లేకపోవడంతో ఖంగు తిన్నారు. వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమాచారం అందించగా ఆయన వెంటనే స్థానిక పోలీసుల స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని, దొంగలను వెంటనే పట్టుకోడానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలకు పాటుపడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనలు

నార్కట్‌పల్లి, జూలై 10 ప్రభాతవార్త



ఇటీవలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల చైర్మన్ల జాబితాలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమింపబడిన కల్వ సుజాత ను ఆర్యవైశ్య నాయకుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామం చెర్వుగట్టు ఆర్చివద్ద ఉన్న శ్రీశ్రీ వాసవీ కన్య కాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్ట్ సభ్యులు బుధవారం ఆమెను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు జ్ఞాపికతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మీల సోమయ్య గుప్త, రంగా శేఖర్ గుప్త, ఒరుగంటి పరమేశ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

కట్టంగూర్, జూలై 10,ప్రభాతవార్త



గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లోవున్న ఉపాధ్యాయుల సరెండర్‌లీవ్, మెడికల్ రియంబర్స్‌మెంట్, జిపిఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు డిమాండ్‌చేశారు. ఈమేరకు బుధవారం మండలంలోని టియస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కట్టంగూర్ ఉన్నత పాఠశాల, కెజిబివి కట్టంగూర్, అయిటిపాముల, ఈదులూరు, బొల్లేపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో స్వీపర్లు, స్కావెంజర్లు లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణకు కృషిచేసేది కేవలం టియస్ యుటిఎఫ్‌యేనన్నారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, రాష్ట్ర నాయకురాలు నర్రా సరళ, మండల అధ్యక్ష,కార్యదర్శులు రాంమోహన్, దేశపాక కృష్ణ, సీనియర్ నాయకులు కక్కిరేణి భద్రీనారాయణ, హన్మంతు, పుట్ట రాములు, కె.వెంకన్న, నాగలక్ష్మి, సైదులు, యన్.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు వితరణ

చిట్యాలరూరల్, జూలై 10, ప్రభాతవార్త



చిట్యాల మండలం ఆరెగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దశమి పరిశ్రమ యాజమాన్యం సమకూర్చిన ఏకరూప దుస్తులు,నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, జ్యామెట్రి బాక్స్‌లతో పాటు పలు రకాల విద్యాసామాగ్రిని బుధవారం పరిశ్రమ హెచ్ఆర్‌లు సురేంద్రబాబు, కరుణాకర్‌రెడ్డి, జగదీష్ లు హెచ్ఎం సుధాకర్‌రెడ్డితో కలిసి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న పరిశ్రమ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పంతో దశమి యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆపరిశ్రమ హెచ్ఆర్‌లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, విజయసారథి, మహేశ్వరి పాల్గొన్నారు.




## విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు : డీఈవో బిక్షపతి

హాలియా, ప్రభాతవార్త, జూలై 10:



ప్రభుత్వ ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి బిల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం అనుముల మండలంలోని కేజీబీవీ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అదే విధంగా ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులను చదివించి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు విజయవంతం

హాలియా, ప్రభాతవార్త, జూలై 10:



టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల శాఖ 2024-25 సంవత్సరానికి గాను అనుముల మండల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు తిరిగి సభ్యత్వాలు నమోదు చేయించడం జరిగింది. అనంతరం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు ప్రమోషన్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రమోషన్లలో మిగిలిపోయిన పోస్టులు కూడా తదుపరి సీనియారిటీ జాబితాలో ఉన్న ఉపాధ్యాయులచే భర్తీ చేయాలని కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచమళ్ల రమాదేవి, మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, కోడుమూరు వెంకటరాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాక్షురాలు మచ్చ సునిత, ఒరువాల సరిత, కట్ట మధుసూదన్, లూసీ మేరీ, మద్దెల ప్రసాద్, సయ్యద్‌మియా, యాదయ్య, సైదులు, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ నేత ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య దారుణం

### బిఎస్పీ రాష్ట్ర నాయకులు కత్తుల కాన్షీరామ్



**కట్టంగూర్, జూలై 10,ప్రభాతవార్త** బహుజన సమాజ్‌వాదీ పార్టీ తమిళనాడు విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్‌స్ట్రాంగ్‌జీ హత్య దారుణమని బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర నాయకులు కత్తుల కాన్షీరామ్ విమర్శించారు. ఈమేరకు బుధవారం ఆర్మ్‌స్ట్రాంగ్‌జీ హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో దళిత, హరిజన, గిరిజన, బలహీనవర్గాలపై దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తులను హత్య చేసినంత మాత్రాన వారు నమ్ముకున్న సిద్ధాంతాలు మాసిపోవని, వారు నమ్ముకున్న సిద్ధాంతాలకోసం తామందరం ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. ఇలాంటి హత్యలను మానవతావాదులు, మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని కాన్షీరామ్ పిలుపునిచ్చారు.

# భూ సమస్యలను వేగవంతం చేసి అర్హులందరికి న్యాయం చేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*



రెవిన్యూశాఖ పరమైన పౌర సేవలను ప్రజలకు సులభతరం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన పలువురు అర్జీదారుల సమస్యలు అడిగితెలుసుకొని మాట్లాడారు. శాఖపరమైన వివిధ అవసరాల కోసం రెవిన్యూ కార్యాలయానికి వస్తున్న ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి వేగవంతం సమస్యలను పరిష్కారం చేయాలని అదేశించారు. భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేసి అర్హులందరికి న్యాయం చేయాలని కోరారు. రెవిన్యూఉద్యోగ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబాబు, సిబ్బంది తదితరులున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*పెద్దఅడిశర్లపల్లి,జూలై10,ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన భాధిత కుటు ంబ ాలకు ము ఖ్యమ ంత్రి సహా య నిధి పథకం కింద మంజురైన చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మ ండల కాంగ్రెస్ నాయకుల అద్వంర్యంలో అందజేశారు, ముఖ్యమ ంత్రి సహా యనిది పథకాని న సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎల్లయ్యయాదవ్,కాంగ్రెస్ నాయకులు వెంకట రెడ్డి.పాల్గొన్నారు.

# గుట్కా గంజాయి, సైబర్ క్రైం, పీడీఎస్ బియ్యం అమ్మకాలపై ఉక్కుపాదం

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

*తుంగతుర్తి, జూలై 10 ప్రభాతవార్త:*



గుట్కా, గంజాయి అమ్మకాలు సైబర్ క్రైం మోసాలు, పీడీఎస్ బియ్యం అమ్మకాలు జరిగినట్లయితే కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తుంగతుర్తి పోలీస్‌స్టేషన్ సందరి ్శంచి, నూతన నిర్మాణం చేపడుతున్న స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ క్రైం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. నారోటిక్స్ అమ్మకాలు పూర్తి నిషేదం చేయబడిందని, ఎవరైనా అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులతో మమేకమై అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ రవి, సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు, ఇంటెలిజెన్స్ అధికారి రవి, పోలీస్

# ఎంపీకి వినతిపత్రం అందజేత

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో నివసించే యువకులు, నిరుద్యోగులు ఉపాధి కోసం నిత్యం హైదరాబాద్‌కు వెళ్లే రైలు ప్రయాణికులకు కాకతీయ గతంలో ఉన్న సమయం, పద్మావతి ఎక్స్ప్రెస్, పలకనామ ఎక్స్ప్రెస్ ఆల్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఆలేరు పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎంపీ కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏజాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర రాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల లోకేష్, వెంకటేష్, బీజని భాస్కర్, మెరుగు శ్రీధర్, కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణదారులు బియ్య కొనుగోలు చేస్తే చర్యలు తప్పవు

*నూతనకల్,10జులై,ప్రభాతవార్త:*



రేషన్ డీలర్లు వినియోగదారులనుండి బియ్యం కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని ఆర్డీవో వేణుమాధవరావు అన్నారు.బుధవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా, ఉండవలసిన నిలువ కంటే 3.94 కిలోలు ఎక్కువగా ఉండటంతో డీలర్ రామ్మూర్తిపై 6ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులనుండి రేషన్ దుకాణదారులు బియ్యాన్ని కొనుగోలు చేయడం నేరమని ,అలాంటి దుశ్చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీంచారు. రెవెన్యూపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని సత్వర పరిష్కారానికై సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డిటి శ్రీధర్‌నాయక్, ఆర్ఐ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన పెరగాలి

## -సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త*

సైబర్ మోసాల పట్ల యువత అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రజలను చైతన్యపరచాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శినీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, మోసాల పట్ల పోలీస్ కళాబృందం చే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కొంత మంది సాంకేతిక విజ్ఞానాన్ని మోసపూరిత చర ్యల ద్వారా అమాయక ప్రజల బ్యాంక్



అకౌంట్లలోనినగదును తెలివిగా కాజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా సైబర్ నేరం జరగడానికి కారణం ఏటిఎం, బా ్యంక్ ఖాతాల వివరాలు, ఓటిపిలు చెప్పడం వల్ల జరుగుతున్నాయని అలాగే అనుమానిత వ్యక్తుల ద్వారా మీకు బహుమతి వచ్చింది, రూ.లక్ష గెలుచుకున్నారు అంటూ తెలివిగా అమాయక ప్రజల ఖాతా వివరాలు తెలుసుకొని నగదు తస్కరిస్తున్నారని అన్నారు. స్మార్ట్ సెల్‌ఫోన్ వినియోగం పెరిగిన తర్వాత మోసాలు కూడా పెరిగాయన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోనుకు వచ్చే మెసేజ్‌లు, లింకులు ఓపెన్ చేయడం వల్ల వ్యక్తుల బా ్యంకు వివరాలు, ఫోన్ హ్యాక్ చేసి తెలుసుకొని మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు మోసం జరిగిన వెంటనే సమాచారం ఇవ్వడం ద్వారా పోయిన సొమ్ము రాబట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి వేధింపుల విషయంలో 100కు కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన బ్యాంకు వివరాలు, ఏటిఎం, పిన్ నెంబర్లు, క్రెడిట్ కార్డు నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేస్తే ప్రమాదంలో



పడతారన్నారు. టెక్నాలజీని మోసపూరిత అ వసరాలకు వాడుకునే వ్యక్తులు పెరిగిపోయారని జాగ్రత్త వహించడం అవసరమన్నారు. యువత వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోపాటు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ద్వారా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విదా ్యర్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్, ప్రియదర్శి నీ విదా ్య సంస ్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, సిబ్బంది నాగరాజు, కళాబృందం ఇంఛార్జ్ ఎల్లయ్య, గోపి, కృష్ణ, చారి, హోంగార్డు గోపయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లికి ఆవేదన

**జిల్లాలో 60 శాతం సిజేరియన్ కాన్పులే**

**కాన్పులు ప్రైవేటులో 47 శాతం పైనే**

*నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాత వార్త*

కొన్నేళ్లుగా సాధారణ ప్రసవాల సంఖ్య భారీగా తగ్గిపోతోంది. వ్యాపార ధోరణిలో అవసరం లేకున్నా సిజేరియన్ కాన్పులు చేస్తున్నారనే విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మాతృ మూర్తి ఆవేదనకు గురవుతుంది. జిల్లాలోని నల్ల గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతాలతో పాటు మరికొన్ని మండలాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు తక్కువగా జరుగుతున్నట్లు వైద్య శాఖ అధికారులు లెక్కలు తెలుపుతున్నాయి. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కేవలం 390 సాధారణ ప్రసవాలు నిర్వహించాయి. ఇది మొత్తం ప్రసవాలలో 20 శాతం లోపే జరుగుతున్నట్లు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ ద్వారా 1200 కాన్పులు చేశారు. పలు పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలు జరగకపోవడంపై వైద్యులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**జిల్లాలో 60 శాతం సీజేరియన్లే...**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొత్తం 4,257 కాన్పులు నిర్వహించగా, వీటిలో 1,723 సాధారణ ప్రసవాలు కాగా 2,534 శస్త్ర చికిత్స ద్వారా నిర్వహించారు. సాధారణ కాన్పులు 40 శాతం కాగా, సిజేరియన్‌ల ద్వారా 60 శాతం ప్రసవాలు జరిగాయి. జిల్లాలో 2023- 24లో ప్రభుత్వ, ప్రైవేట్ నిర్వహించిన ప్రసవాల్లో సింహభాగం సీజేరియన్లే, ప్రభుత్వాసుపత్రులలో 53 శాతం సీజేరియన్లు చేయగా ప్రైవేటు ఆసుపత్రుల్లో 47 శాతానికి పైగా సిజేరియన్లు జరిగినట్ల గణాంకాలు చెబుతున్నాయి. అధికశాతం సిజేరియన్ల నమోదు కావడంపై జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**సీజేరియన్ ఎప్పుడు అవసరం :**

బిడ్డ అడ్డం తిరిగినా, గర్భసంచిలో తగినంత ఉమ్మనీరు లేకపోయినా, నెలలు నిండినా కాన్పు అయ్యే అవకాశం లేనప్పుడు మాత్రమే శస్త్ర చికిత్స ద్వారా కాన్పు చేయాలి. కానీ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఏదో ఒక సాకుతో శస్త్ర చికిత్స చేసి రూ. లక్షలు వసూలు చేస్తున్నారు. మంచి ముహూర్తానికి, జాతక బలాన్ని బట్టి ప్రసవం చేయాలంటూ జిల్లాలోని చాలా ప్రైవేట్ ఆసుపత్రిలో గర్భిణిల నుంచి రూ. 50 వేలు పైగానే వసూలు చేస్తున్నారు. మిర్యాలగూడ, నల్లగొండ, దేవరకొండలతో బాటు కొన్ని ముఖ్య పట్టణాల్లోని ప్రైవేటు అసుపత్రులోన సిజేరియన్లకు రూ. 50 వేలనుంచి రూ. 70 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సేవలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా ముందుకు సాగుతున్నా అధికారుల పర్యవేక్షణ కొరవడింది.

**శస్త్ర చికిత్స దుష్ప్రభావాలు ఎన్నో...**

శస్త్ర చికిత్స ద్వారా కాన్పు జరిగిన తర్వాత తగు జాగ్రత్తలు తీసుకోవాలి, కుట్లు వేసిన చోట ఇన్‌ఫెక్షన్ సోకేప్రమాదముంది. శస్త్ర చికిత్స సమయంలో ఇచ్చే మత్తుతో వెన్ను, తలనొప్పి వస్తుంది. కొందరికి తీవ్ర రక్త స్రావమవుతుంది. ప్రసవం తర్వాత బలహీనపడతారు. మొదటిసారి సిజేరియన్ చేస్తే రెండో కాన్పును కూడా శస్త్ర చికిత్స ద్వారా నిర్వహించాలి.

**ప్రభుత్వాసుపత్రుల ప్రసవాలతో సమానంగా ప్రైవేటు హాస్పిటల్స్ కాన్పులు :**

జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో 4,257 ప్రసవాలు జరిగినట్లు వైద్య ఆరోగ్య శాఖ రికార్డులు తెలుపుతున్నాయి. మొత్తం 6 ఆసుపత్రిలో ప్రసవాలను నిర్వహిస్తున్నాయి. సాధారణ కాన్పులు 1,723 జరిగాయి. ఏప్రిల్ నెలలో మొత్తం 1439 ప్రసవాలు నిర్వహించగా దీనిలో ప్రభుత్వ అస్పుత్రులలో సాధారణ ప్రసవాలు 443 కాగా, సీజేరియన్ ద్వారా 465 నిర్వహించారు. మే మాసంలో మొత్తం 1558 ప్రసవాలు చేయగా దీనిలో ప్రభుత్వ ఆసుపత్రిలో 475 ప్రసవాలు, సీజేరియన్ ద్వారా 493 ప్రసవాలు చేశారు. జూన్ మాసంలో మొత్తం 1260 కాన్పులు నిర్వహించగా వీటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు 415 కాగా, సీజేరియన్ ద్వారా 376 అయ్యాయి. ఏప్రిల్ మాసంలో 905 కాన్పులు, మే మాసంలో 968 ప్రసవాలు, జూన్ నెలలో 791 ప్రసవాలు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు 390 నమోదు కాగా, సీజేరియన్ ద్వారా 1200 కాన్పులు జరిగాయి. ప్రైవేట్ ఆస్పత్రులలో ఏప్రిల్ లో 531 ప్రసవాలు, మే నెలలో 590 కాన్పులు, జూన్ మాసంలో 469 కాన్పులు జరిగాయి. మూడు మాసాలలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో మొత్తం 1590 కాన్పులు నిర్వహించారు. అన్ని ప్రభుత్వాసుపత్రులలో 2667 కాన్పులు నిర్వహించారు.

**అవగాహన కల్పిస్తున్నాం..**

**డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డి.ఎం.హెచ్.ఓ. నల్గొండ.**

శస్త్ర చికిత్స ద్వారా కాన్పులు చేస్తున్న ఆసుపత్రులను తనిఖీ చేసి కారణాలు తెలుసుకుంటున్నాం. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు గర్భిణుల ఇళ్లకు వెళ్లినప్పుడు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించేలా ఆదేశాలిచ్చాం. ఐఎంఏ సమావేశాల్లోనూ ప్రైవేటు వైద్యులకు తగు సూచనలు ఇస్తున్నాం.

# రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు భేటీ అవ్వడం శుభపరిణామం

**రైతుబంధును 10 ఎకరాలకే పరిమితం చేయాలి.**

**శాసనమండలి ఛైర్మన్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడాను.**

**చిట్‌చాట్‌లో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

*నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాతవార్త :*

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రెండు తెలుగు రాష్ట్రాలు సీఎంలు భేటి అవ్వడం శుభపరిణామమని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన నివాసంలో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ విభజన సమస్యలపై పంతాలకు పోకుండా ఇరు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయనే నమ్మకం కలిగిందన్నారు. రెండు రాష్ట్రాల సీఎంలు కలవడాన్ని అభివృద్ధి కోణంలో చూడాలని, అందులో రాజకీయ కోణం చూడవద్దని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే బెదిరింపులకు అస్సలు బయపడ వద్దని అప్పుడే అభివృద్ధి పనులు చేసుకోగలుగుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ఎత్తిపోతల ద్వారా వీటిని తీసుకోవడం తప్ప మినహా మరో మార్గం లేదని పేర్కొన్నారు. కృష్ణా జలాల విషయంలో న్యాయబద్ధంగా తెలంగాణకు వాటా ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఎస్ఎల్బీసీ పెండింగ్ పనులు పూర్తి చేస్తే జిల్లాలో సాగునీటి సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు.



శాసన మండలి రద్దు అనేది అసంబద్ధమైనదని అలాంటి పరిస్థితి ఏం లేదని పేర్కొన్నారు. 2026 లో పునర్విభజన చట్టం అమలయ్యే అవకాశం ఉందని, ఈ చట్టం అమలైతే తెలంగాణలో 34, ఏపీలో 50 సీట్లు పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందని రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసిందని పేర్కొన్నారు. అనవసర ఖర్చులు తగ్గించుకోవడం మంచిదని, రైతు బంధు, రైతు భరోసా కేవలం పది ఎకరాల వరకు ఇస్తే చాలని, సేద్యం చేసే భూమలకు మాత్రమే రైతు బందు ఇవ్వాలని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ అర్హులైన వారికే ఇవ్వాలని తెలిపారు. శాసన మండలి ఛైర్మన్ హోదాలో ఉండి రాజకీయాల గురించి మాట్లాడనని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో గతంలో ఉన్న శాసన మండలి ఛైర్మన్, స్పీకర్ ఎలాటి నిర్ణయాలు తీసుకున్నారో మేము కూడా అలాగే తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు చాలా కష్టపడుతున్నారని, జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి అవుతాయని అనుకుంటున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం మంచిదాని ఆయన అన్నారు.

## హామీలను అమలు చేయాలి

**నడిగూడెం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల పెన్షన్లు రూ.6వేలు ఇస్తామని ప్రకటించి నేటికి అమలు చేయలేదన్నారు. ప్రతినెల 5వే తేదీలోపు పెన్షన్లు అందజేయాలన్నారు. ఎంతోమంది దివ్యాంగులు పెన్షన్‌లపై ఆధారపడి జీవిస్తున్నందున ఇబ్బందులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. అర్హులైన దివ్యాంగులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయించి దివ్యాంగులను ఆదుకోవాలని అన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వము చొరవ చూపాలన్నారు. మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలకు బకాయి పడ్డ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. బిల్లులు రాక ఏజెన్సీల మహిళలు ఇబ్బందులకు గురవుతున్నందున ప్రభుత్వము స్పందించాలన్నారు.




## ఘనంగా పొగాకు నాగరాజు పుట్టినరోజు వేడుకలు

*నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాతవార్త :*



బసవరత్న అవార్డు గ్రహీత, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొగాకు నాగరాజు 37వ పుట్టినరోజు వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగరాజు నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని వేడుకున్నట్టు తెలిపారు. లింగ బలిజ సంఘం అభివృద్ధికి నాగరాజు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా కార్యదర్శి డి కోటి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఇమ్మడి పరమేష్ రాజు, ఉ.శేఖర్, లింగప్ప, పి.వినయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ

*నల్లగొండ అర్బన్, జులై 10, ప్రభాతవార్త :*



ఈనెల 13వ తేదీన పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ భవనం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతి బాపూలే, విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్య నారాయణలు తెలిపారు. బుధవారం సంఘం కార్యాలయంలో విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ గోడ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాల నిర్వహించిన మహోన్నత వ్యక్తులైన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను నల్లగొండలో ఆవిష్కరించడం గొప్ప విషయమని. ఈ కార్యక్రమానికి బీసీ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జూజుల శ్రీనివాస్‌గౌడ్, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్‌లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసోజు విశ్వనాథం, కే.శంకర్, సోమ మల్లయ్య, కోటప్ప, శంకర్ జి, జిల్లా ఆదినారాయణ, చొల్లేటి రమేష్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాల కల్పనే 'విజేత' లక్ష్యం

**-30మందికి నియామక పత్రాలు**

**-కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ**

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*

ఉన్నత విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే తమలో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యతను వెలికితీసేందుకు జాబ్‌మేళాలు దోహదపడుతాయని స్థానిక విజేత డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుజయ అన్నారు. బుధవారం పట్టణంలోని విజేత కళాశాలలో టిఎస్‌కె, విజేత డిగ్రీ, పిజి కళాశాల సంయుక్త అధ్వర్యంలోని వివిధ కంపెనీలతో నిర్వహించిన మెగా జాబ్ మేళాలలో 93మంది పాల్గొన్నట్లు అయన తెలిపారు. ప్రముఖ కంపెనీలైన హెటిరో లేబరేటరీ లిమిటెడ్‌హెచ్‌అర్ మల్లిఖార్జున్‌రెడ్డి, సిపిఇఎల్ కంపెనీ హెచ్‌అర్ కోటేశ్వర్‌రావు, సిఎంఅర్‌పి కంపెనీ హెచ్‌అర్ నసీరుద్దీన్, జియో రిలయన్స్‌ప్రతినిధి శ్రవణ్, ఫిజా శౌర్య, బిజినెస్ సొల్యూషన్ ప్రతినిధి జీవన్‌సాయిల అధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 30మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు



లభించగా వారికి నియామకపత్రాలు అందజేసినట్లు అయన తెలిపారు. యువతకు ఉపాధిఉద్యోగ అవకాశాల కల్పనకు ఊతమిస్తున్న విజేత కళాశాల యాజమాన్యం, టికెఎస్‌కె ప్రతినిధి సుధీర్ ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కె.బాలకృష్ణ, కె.మధు, ఈ రమేష్, పి.స్వామినాయక్, ఎం.సంతోష్, కె. అఫి య, అర్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# గర్భిణీలకు సామూహిక శ్రీమంతం

*నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రాజీవ్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని అపుడు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాపమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించాలని అర్డీఓకు వినతి

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెలరోజులు అవుతున్నప్పటికీ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టి, బిసి సంక్షేమ హాస్టళ్లకు, కస్తూర్బాగాంధీబాలికల పాఠశాలల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, దుప్పట్లు ఇప్పటి వరకు అందించకపోవడం శోచనీయమని డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శులుపల్లా బిక్షం, కుర్రా సైదానాయక్‌లు పేర్కొన్నారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో స్థానిక అర్డీఓకు వినతిపత్రాన్ని అందజేశారు.




అనంతరంవారు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్ని సంక్షేమ హాస్టళ్లకు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలకు, గురుకులాలలకు త్వరితగతిన నోట్‌పుస్తకాలుఅందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు వూదద్, జగన్, మండల కార్యదర్శి వీరన్న, వంశీ, మనీనాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో రైతుల రుణాలను నిబంధనలు లేకుండా పూర్తి స్థాయిలో మాఫీ చేయాలి

*మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన వ్యవసాయ, రైతు సంఘాల సిపిఎం, సిఐటియు మండల స్థాయి సమావేశంలో సంఘాల బాధ్యులు వట్టెపుసైదులు, వెంకటరెడ్డి, శంభిరెడ్డిలు మాట్లాడుతూ రైతులకు నేటి వరకు బ్యాంకుల్లో ఉన్న వ్యవసాయ రుణాలన్నీ ఎలాంటి షరతులు, నిబంధనలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2018 కన్నా ముందు తీసుకున్న రుణం కానీ, నేటి వరకు ఉన్న రుణాలు మొత్తం సంవత్సరముల పరిధినిబంధనలు లేకుండా మాఫీ చేసి రైతు కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు రాయితీపై సరఫరా చేయాలని కోరారు. అర్హత గల నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు, పించన్లు మంజూరు చేయాలన్నారు. మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*



సమాజంలో విద్యార్థులతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని బిఅర్ఎస్ పట్టణ అధికారప్రతినిధిపిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాపూజీనగర్‌లో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, నూతనంగా వచ్చిన సైదిరెడ్డి, రాజేశ్వరిలను ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత విద్యావంతులుగా ఎదిగి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు. అనంతరం విద్యార్థులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగలక్ష్మి, భవాని, ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*



ఎన్నికలు ముగిసి అరు నెలలు గడుస్తున్నప్పటికీ బిసిల 42శాతం రిజర్వేషన్లపై నేటికి స్పష్టత లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలోపట్టణ యువజన సంఘం అధ్యక్షులు చిలకల మురళీయాదవ్‌తో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనిఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిసిలను చిన్న చిన్న పదవుల్లో కూడా చూసి జీర్ణించుకోలేక కొంతమంది బిసిలను అణచివేసే కుట్ర చేస్తున్నారన్నారు. వారి వెంట అర్లపూడి శ్రీను, నరేష్, గంగాధర్, హరిగౌడ్, నవీన్, ఉపేందర్‌లున్నారు.

# అంకిభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

*మిర్యాలగూడ, జూలై 10 ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసిప్పుడే విద్యార్థుల మనసులో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష అన్నారు. మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీ, పధోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులకు అత్మీయ సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లినా విద్యార్థుల మనసు చూరగొనే విధంగా పనిచేయాలన్నారు. ఉపాధ్యాయులు బొంగరాల సాగరయ్య, కె.వాసుదేవ్, భాను, ఇర్తియాజ్ హమ్జా, పాల్వాయి శ్రీనివాస్, టి.ఈదయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, డి.జల్‌రాం, చంద్రక, రవి పాల్గొన్నారు.



# నీటి సమస్యను తీర్చిన దొంగరి గోపి కృష్ణ

*పెన్‌పహాడ్,10జులై,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లింగాల గ్రామంలోని 7వ వార్డు ఎస్సీ కాలనీవాసులు గత 4 నెలలుగా తీవ్ర నీటి సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పలుమార్లు విన్నవించుకుననఆన ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని ఆ వార్డు ప్రజలు వాపోయారు. గ్రామంలోని వివిద పార్టీల నాయకులకు మండల స్థాయి నాయకులకు తమగోడును మొరపెట్టుకున్నారు. అయినా ఫలితం లేకపోయింది. చివరికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోపి కృష్ణ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు గోపికృష్ణను ప్రశంసలతో ముంచెత్తారు. ఎంతమందికి తమ గోడు వినిపించినా పట్టించుకునేనాధుడే లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని, తమ సమస్యను చెప్పగానే స్పందించి పరిష్కరించిన ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై ప్రభాతవార్త గోపికృష్ణను సంప్రదించగా గ్రామంలో ఎట ువంటి సమస్య వచ్చినా తాను ము ందుండి తీరుస్తున్నాట్లు ,ఆ డబి డ్డల వివాహ సమయంలో పదివేల రూపాయల ఆర్థిక స హాయం అందజేస్తున్నట ్లు, గ్రామంలో ఎవరైనా మరణించినా వారి కటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 5 వేల రూ పాయలను అందిస్తున్నానని ఆ యన తెలిపారు. అంతేకాకుండా మరెన్నో సామాజిక ఆర్థిక సహాయం అందజేస్తూ ఉన్నట్లు ,ఇక ముందు కూడా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



# వాగు దాటి..ఊళ్లోకి వెళ్లి

## ఆదివాసీగూడెంలో వైద్య శిబిరం

గూడూరు, జూలై 10, ప్రభాతవార్త

అది గూడూరు మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి కుగ్రామం. ఈ వర్షాకాలంలో ఆ గ్రామానికి ఎవరు వెళ్లాలన్నా కిలోమీటర్ల కొద్ది బురద బాటలో కాలి నడకన వెళ్లాల్సిందే. మధ్యలో ప్రవహించే వాగులు దాటి గమ్యం చేరాల్సిందే. సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమం నేపథ్యంలో ఆ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడానికి వైద్యాధికారులు, సిబ్బంది కూడా కాలి నడకన, వాగులు దాటి ఆ గ్రామానికి చేరుకొని వైద్య సేవలందించారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం గ్రామాన్ని వైద్యాధికారిణి డాక్టర్ యమున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బుధవారం సందర్శించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి ద్వారా సంభవించే డెంగీ, మలేరియా వంటి వ్యాధులతో పాటు ఇతర అంటు వ్యాధుల వ్యాప్తిని నిరోధించే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దొరవారితిమ్మాపురం గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించి 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర తీవ్రతతో బాధపడుతున్న ఇద్దరి నుండి రక్త నమూనాలు సేకరించి అందరికీ



మందులు పంపిణీ చేసారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పారిశుధ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి చుట్టు మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. శిబిర నిర్వహణ కొరకు కార్లాయి గ్రామం వరకు వాహనంలో తరలి వెళ్లిన వైద్యులు, సిబ్బంది ఆ తర్వాత 8 కిలోమీటర్లు కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. ఈ శిబిర నిర్వహణలో వైద్యాధికారులు దేవేందర్, నరేష్, హెచ్ఇఓ లోక్యానాయక్, సూపర్‌వైజర్లు అరుణమ్మ, హేమలత, ఎస్ఎన్ రజిత, హెచ్‌ఎలు సర్దార్‌బాబు, లాలు, ఎఎన్ఎంలు కవిత, ఆశ వర్కర్ సీతమ్మ పాల్గొన్నారు.

# గంజాయిని పట్టుకున్న పోలీసులు

మహబూబాబాద్,జూలై10,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని అనంతారం సమీపంలోని ఎఫ్‌సిఐ గొదాం వద్ద పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో బుధవారం భద్రాచలం నుండి మహబూబాబాద్ వైపుగా వస్తున్న కారును ఆపి తనిఖీలు చేయగా అందులో గంజాయి పాకెట్లు ఉండడంతో కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకొని గంజాయి రవాణాకు పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గంజాయి సుమారుగా 40 నుండి 50కేజీల వరకు ఉండొచ్చని అది మహారాష్ట్రకు చెందిన కారుగా సమాచారం.

# సీజనల్ వ్యాధులపై చర్యలు చేపట్టాలి

## డిపివో సురేష్ కుమార్

పెన్‌పహాడ్,10జూలై,ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులపట్ల చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామాల్లో పాలనాధికారులు సమయపాలన పాటించాలని, పంచాయతీ కార్యాలయంలో రికార్డులను ఎప్పటికపుడు అప్‌డేట్‌గా ఉండేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా గ్రామాల్లో డ్రైనేజీలు,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలలో అధికారులు సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వరరావు, ఏపివో రవి, ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ శ్రీనివాస్, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్,ఈసి మహేష్ ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవీకాలంలో అందించిన సేవలు అభినందనీయం

గూడూరు, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని వివిధ మండల ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో బిఆర్ఎస్ ఎంపిటిసి సభ్యులు తమ పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లు అన్నారు. ఈనెల 3తో మండల పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన క్రమంలో ఆ పార్టీ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులను పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తాజా మాజీ వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, ఎంపిటిసి సభ్యులు నూకల రాధిక, ఈసం ప్రసన్న, రేగ ప్రవళిక, గుర్రం కవిత, వాంకుడోతు సరిత, నూనావత్ శాంతి, ఎండి రహీంలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్నీ పదవులు పొంది తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీదురు వెంకన్న, కాల్నాని వేణుమాధవరెడ్డి, వాంకుడోతు కటార్‌సింగ్, సంపంగి రాంచందర్, రాములు, ఎదునూరి వెంకన్న, దోమ సారయ్య, నూకల అశోక్, మండల కుమార్, ఎలమండల రవీందర్, బోడ ఎల్లయ్య, సురేష్, రాజారాం, యాదగిరి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

కేసముద్రం రూరల్, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన జిలకర సునిత-సురేష్‌ల కూతురు అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోగా బుధవారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యంతో పాటు రూ.3వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యసాడి బాలాజిరెడ్డి, మూల భూలోక రెడ్డి, నాగెల్లి జ్యోతిశ్రీనివాస్, సట్ల శ్రీను, నర్సయ్య, అశోక్, వీరేందర్, కళాధర్, చంద్రయ్య, సారయ్య, రామ నర్సయ్య, కొమరయ్య, నాగరాజు, మధు, దూడయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగామండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన ఊడుగు ఉప్పలయ్య అనారోగ్యంతో బుధవారం మరణించగా చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉప్పలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన జనగాం రామాచారి మరణించగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదితరులు ఉన్నారు.

# రైతు బంధు సొసైటీ కార్యాలయం ప్రారంభం

గూడూరు, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో అక్కడి రైతు బంధు సహకార సొసైటీ నూతన కార్యాలయ భవనాన్ని ఆ సొసైటీ అధ్యక్షుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యాలయ భవన నిర్మాణం కొరకు భరత్‌కుమార్‌రెడ్డి తన తండ్రి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం నిర్మాణ స్థలాన్ని విరాళంగా ఇవ్వగా రూ.10లక్షల ఎమ్మెల్సీ నిధులతో భవనాన్ని నిర్మించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో సొసైటీ పంచమ వార్షికోత్సవ సభను నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేసారు. సొసైటీ ఏర్పాటు సమయంలో వంద మంది సభ్యులతో ప్రారంభం కాగా ఇప్పుడు ఆ సంఖ్య 266కు చేరిందని, సొసైటీ పరిధిలోని రైతుల వ్యవసాయాభివృద్ధికి నాబార్డు నిధులను సాధించడమే లక్ష్యంగా పని చేయాలని, ఈ సొసైటీని మండలస్థాయికి విస్తరించే ప్రయత్నం చేస్తామని భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సొసైటీ ద్వారా సభ్యులైన రైతులందరికీ నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరల్లో అందించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీ అభివృద్ధి కొరకు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలన్నింటికీ సభ్యులందరి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పొగాకు వెంకటేశ్వర్లు, డిసిసిబి మేనేజర్ చైతన్య, పంచాయతి ప్రత్యేకాధికారి రవికుమార్, కార్యదర్శి కోటేశ్వర్, సొసైటి ఇతర ప్రతినిధులు ఆగారెడ్డి, ఆర్ మన్మోహన్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

కేసముద్రం, జూలై 10, ప్రభాతవార్త

కార్మికుల డిమాండ్ డే సందర్భంగా సిఐటియు మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో వివిధ శాఖలకు చెందిన కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. పంచాయతి కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఐకెపి వివిఎలను, ఇతర స్కీంలలో పని చేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని, జిఒ నం.5ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె సలీమా, రజని, నిర్మల, జ్యోతి, సుగుణ, దేవేంద్ర, రజిత, కనకలక్ష్మి, మంగీలాల్, కొమురయ్య, శ్రావణ్, సుశీల, స్వరూప, బాషమియా తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ముట్టడికి అధికసంఖ్యలో తరలి రావాలి

కొత్తగూడ/గంగారం, జూలై 10 ప్రభాతవార్త

5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతం లో 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు పూనెం సందీప్, సువర్ణపాక వెంకటరత్నంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయా మండలాల్లో నిర్వహించిన సమావేశాలలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నియమించి,జనరల్ డీఎస్సీ నీ రద్దు చేయాలని అన్నారు. జీవో 3ని ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. ఐటీడీఏ నీ పునరుద్దించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐటీడీఏ లో ఉన్న 29 శాఖలను పునరుద్దరణ చేసి ఐటీడీఏకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఈ డిమాండ్లతో ఈనెల 15న నిర్వహిస్తున్న ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి కొత్తగూడ, గంగారం మండలాల నుండి ఆదివాసీ విద్యార్థులు యువతి యువకులు నిరుద్యోగులు ఉద్యోగులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుర్స కృష్ణ ,భూపాల్ సతీష్ పాల్గొన్నారు.



# తాజ్పూర్‌లో వైర్ లెస్ సిసి టీవీ కెమెరాల ప్రారంభోత్సవం

**-సీసీటీవీ కెమెరా ఆది శివుని త్రినేత్రంతో సమానం**

**-హాజరైన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సభ్యులు**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేజ్ కమ్యూనిటీ 16 వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం డాక్టర్ అవార్డు గ్రహీత, క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి






ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారు మాట్లాడుతూ.. వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాలు గ్రామంలో 10 మంది పోలీసులతో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, భువనగిరి క్లబ్ అధ్యక్షులు ఎండి.అనిఫ్, గవర్నర్ సింగమైన నర్సింగ్ యాదవ్, న్యూ క్లబ్ చైర్మనన యెంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ యెంపల్ల వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సద్ధి వెంకట్ రెడ్డి, కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సత్యాగ్రహ దీక్ష**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కిసాన్ మోర్చా రాష్ట్ర పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టరేట్ వద్ద రైతు సత్యాగ్రహం కార్యక్రమాన్ని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వరరావు, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నా

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని అంగన్వాడీ టీచర్స్, ఆయాలు యూనియన్ ఆధ్వరనంయలో ఆలిండియా డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నినాదాలు చేశారు. రాజాపేటలో మొదటగా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు భుర్గు స్వప్న ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించి, ముఖ్యమైన డిమాండ్స్ అయిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజాపేట తహసిల్దార్ దామోదర్‌కి మెమోరండం




అందజేశారు. ఈ ధర్నాలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ, మాధవి, రజిత, భాగ్యలక్ష్మి, దేవిక, మహాలక్ష్మి, సుజాత, వసంత, కృష్ణ లీలా, శాంత, శోభారాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో జాతీయ మత్స్య కాఇర్మకుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు లింగాల సత్యం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్య కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, ఉపాధ్యక్షులు రావుల నరసింహ, ప్రధాన కార్యదర్శి దాసరి పెంటయ్య, డైరెక్టర్లు బోయిన పోచయ్య, బోయిన కనకయ్య, గుర్రాల కనకయ్య, రావుల శీను, రావుల నర్సింలు, రావుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేట ఎస్ఐ ఉపేందర్ యాదవ్‌ను సన్మానించిన కురుమ సంఘం నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగుల ఉపేందర్ యాదవ్‌ను బుధవారం రాజాపేట మండల కురుమ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌర బక్కులు, రేగు సిద్ధులు, పోసిగొండ రాములు, నకిర్త కనకరాజు, గవ్వల సిద్దేశ్వర్, జూకంటి జానకి రాములు, మోటే బాల మల్లేషన, మాయ కోటి రాజు, ఎమ్మా శ్రీను, గౌర బాలరాజు, బర్మా రామచంద్రం, జూకంటి ఐలయ్య, జన్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఆలేరు పుర పాలక సంఘం అభివృద్ధికి సహకరించాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పుర పాలక సంఘంకు అభివృద్ధికి సహకరించాలని ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కోరారు. బుధవారం యాదగిరిగుట్ట ఎమ్మెల్యే నివాసంలో గతంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభివృద్ధికి మంజూరు చేయించిన పెండింగ్‌లో ఉన్న నిధులను, టియుఎఫ్‌డిఐసి నిధుల నుండి టెండర్ అయినా రూ.30కోట్లు, రూ.3,80,00,000 టెండర్ కానీ నిధులు, రూ.15 కోట్లు, అమృత స్కీం నిధులతో రూ.12 కోట్లు టెండర్ వేపించి విడుదల చేయాలని, వినతి పత్రం ద్వారా తెలియజేస్తూ ఆలేరు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.

## జెడ్పిసీఈఓ శోభారాణి ఆకస్మిక తనిఖీ

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిని(సిఈఓ) ఎన్.శోభారాణి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వన మహోత్సవం, హోమ్ స్టీడ్ మొక్కల పంపిణీలపై రివ్యూ నిర్వహించి వర్షా కాలంలో హరిత హరంలో అధికంగా మొక్కలు నాటాలని తెలిపారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటాడం, హోమ్ స్టీడ్ మొక్కల పంపినీ, రైతులకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, సూపరింటెండెంట్ యశోద, ఎంపీఓ కిషన్, ఎపిఓ అరుణ, ఈసీ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ చే ఆర్థిక సాయం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి జై భీమ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవలే విద్యుత్ షాక్‌తో మరణించిన భూపతి బాలాంజలి కుటుంబానికి బుధవారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, భూపతి మహేందర్, తాటికాయల సిద్ధులు, భూపతి బాలకిషన్, తాళ్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం లోపించడం ద్వారానే విష జ్వరాలు

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 10 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో పారిశుద్ధ్యం లోపించడం ద్వారానే విష జ్వరాలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ నాయకులు అన్నారు. బుధవారం సిపిఐ నాయకులు బూరుగడ్డ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు పూర్తి స్థాయిలో లేకపోవడం, డ్రైనేజీలు ఉన్నా శుభ్రం చేయకపోవడం వల్ల దోమలు పెరిగి డెంగ్యు జ్వరాలు కారణమయ్యాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ ప్రజలకు పౌష్టికాహారంతోపాటు రక్షిత మంచి నీరు అందించాలని కోరారు. వెంటనే గ్రామంలో అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



కంబాల శ్రీని వాస్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కారింగుల లింగయ్య, బత్తిని గోవిందు, నర్సింహా, వెంకటేశ్వర్లు, ఖాసీం, శ్రీను, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురికి నీరు, చెత్తను తొలగించడంతోపాటు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో దోమల నియంత్రణకు సాయంత్రం వేళల్లో దోమల మందు పిచికారీ చేయిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలలో మురికినీరు నిల్వ లేకుండా చూసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, జవాన్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దోమలను నివారించేందుకు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ కార్యాలయంలో బుధవారం స్పెషల్ ఆఫీసర్ పెద్ది శ్రీనివాస్‌గౌడ్ రికార్డులను పరిశీలించారు. తదుపరి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో దోమల వల్ల ఎక్కువ మంది ప్రజలు డెంగ్యు, చికెన్‌గున్య, మలేరియా, టైఫాయిడ్, వివిధ రకాల జ్వరాలతో, అనారోగ్యాలతో బాధపడుతున్నారని, ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు దోమలను నివారించాలని, దోమల నివారణ కోసం పురవీధులు, మురికి కాలువలు, రైతుల పశువుల కొష్టములు, గ్రామమంతా ఎక్కడా మురికి నీరు నిల్వ లేకుండా ప్రతినిత్యం తొలగిస్తుండాలని, గ్రామ పరిశుభ్రతకు, ఇండ్ల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. త్రాగు నీరు సరఫరా పైపుల లీకేజీ వల్ల త్రాగునీరు కలుషితమైపోతుందని, ప్రతినిత్యం త్రాగు నీరు సరఫరా పైపుల లీకేజీలను అరికట్టాలని, డ్యామేజీ అయిన పైపుల స్థానంలో వెంటనే కొత్త పైపులను వేయాలని, మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో పరిశుభ్రపరచాలని కోరారు. వర్షాకాలంలో



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తదుపరి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులను, మంచినీటి బోరింగుల రిపేర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి మూనావత్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, జ్యోతితోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రాంమూర్తి డిమాండ్ చేశారు. కార్మిక, రైతు, ఐక్య వేదిక సంఘాల పిలుపు మేరకు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో తహసిల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య, ఆరోగ్యరంగంతోపాటు వివిధ స్కీంల్లో పని చేస్తున్న వర్కర్లను కార్మికులుగా గుర్తించి లేబర్ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాన్‌పహాడ్, మిర్యాలగూడ రోడ్డు ఆటో యూనియన్ అధ్యక్షులు శంభిరెడ్డి, ఎస్‌కె.మీరా, నాయకులు నగేష్, మల్లేష్, భాస్కర్, సైదులు, మనోజ్, రత్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

నేరేడుచర్ల జూలై 10 ప్రభాతవార్త

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిలు సూచించారు. మంగళవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతిగృహాలలో సమస్యలు ఉత్పన్న కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వీరి వెంట ఇంఛార్జ్ మేనేజర్ వీరారెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

# పిఏసిఎస్ చైర్మన్‌గా జక్కుల నరేందర్ ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా జక్కుల నరేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో సంఘ అధ్యక్ష ఎన్నిక జిల్లా సహకార అధికారి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికకు ఒకే ఒక్క నామినేషన్ జక్కుల నరేందర్ పేరుమీద వచ్చినందున నరేందర్‌ను ఏకగ్రీవంగా సంఘ అధ్యక్షునిగా జిల్లా సహకార అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన నరేందర్‌ను సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలదండలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ పద్మజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, ఆడిటర్ అబ్దుల్ ఒబేద్దర్, సంఘ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, జక్కుల మల్లమ్మ, ఇందిరాల లక్ష్మి, దుగ్గి బ్రహ్మం, పద్మ, శ్యాంసుందర్, శ్రీను, వెంకటేశ్వర్లు, లచ్చీరాం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తు బదిలీపై వెళుతున్నటువంటి ఉపాధ్యాయులు బి.పద్మ, ఎం.రేణుక, ఎం.పరిమళమ్మ, డి.కల్ప, డి.శాంతకుమారి, కవిత, బి.రామనాథంలను బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రద, బాలసాయిలక్ష్మి, శైలజ, అపర్ణ, విజయ, అభిలాష, కరుణ, గ్రేస్‌మేరీ, రజిత, జీవన, జనార్ధన్, ప్రభాకర్‌రెడ్డి, రాజు, లక్ష్మి, జానిబేగం, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# గణపతిస్వామివారి సన్నిదిన ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూలై 10 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణకాలనీలో వెంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో గణపతిస్వామివారి సన్నిధిన సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, గణపతి హోమములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఐటియు రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం స్థానిక ఎంఆర్వో కార్యాలయం ఎదుట ధర్నా, అంగన్వాడీలు డీటీ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. వారికి మద్దతుగా సీపీఎం జిల్లా కార్యదర్శి బుర్ర అనిల్ మాట్లాడుతూ.. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల నాయకులు రాయిలా రాజ్ కుమార్, అంగన్వాడీల మండల అధ్యక్షురాలు సోమా నాగేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు నిరీక్షణ, లక్ష్మి, మల్లమ్మ, ఉమా దేవి, సతమ్మ, లక్ష్మీమమ్మ, సంధ్య, స్వరూప, భాగ్యమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## అవిలయ్య కుటుంబానికి చేయూత

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో జనగాం అవిలయ్య అనారోగ్య కారణల వలన మరణించారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కుంభం సతీష్ విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు, 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరటి సోమిరెడ్డి, మర్రి వీరారెడ్డి, దువటి రాములు, సంకెపెల్లి దామోదర్ రెడ్డి, గడ్డం వెంకన్న, సట్టు శంకర్, దండిగ గణేష్, చిలుకల శ్రీశైలం, యువ నాయకులు, చిత్తలూరి అనిల్ గౌడ్, కుంభం మహేష్ గౌడ్, వెంకటేష్, ఆకుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నందపురం 9వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమీషనర్ రామ దుర్గా రెడ్డి, వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటుటకు మున్సిపాలిటీ స్థలం బుధవారం పరిశీలించారు. ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల జెసిబితో గుంతలు తీయుటకు, క్లీనింగ్ చేయుటకు ఆమెకు ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

**-తుంగతుర్తి డివిజన్‌లో 15600 ఎకరాలలో సాగు**

**-ప్రాంతీయ ఉద్యాన అధికారి స్రవంతి**

తిరుమలగిరి ప్రభాతవార్త:

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.స్రవంతి అన్నారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బుధవారం బుడిగే అహల్యా సోమనాథం వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జూనియర్ మేనేజరన శశికుమార్, క్షేత్ర సహాయకులు రంగు మత్యంరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు నర్సింహ, అనిల్, అఖిల్, మోహన్, రైతులు బుడిగే మనోవికాస్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆపన్న హస్తం

వేములపల్లి ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన గాదె అనసూర్య ఇటీవల మృతి చెందింది. బుధవారం మృతురాలి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వహఖ అధ్యక్షుడు పుట్టల కృపయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్‌లు అపన్నహస్తం అందించి రూ.5వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు ఆపద సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం చేసి అప్పన్న హస్తం అందించిన పుట్టల కృపయ్య, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 10 ప్రభాతవార్త

నేడు హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ 2 ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు, చెట్ల పొదలు తొలగిస్తుండటం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రాంప్రసాద్ తెలిపారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు, చింతలబజార్, సీతారాంనగర్ వీధుల్లో ఉదయం 9గం.ల నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నూతనకల్,10జూలై,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచన చేశారు. పోలీస్ స్టేషన్‌లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. వారి వెంట సూర్యాపేట డిఎస్పీ రవి, తుంగతుర్తి సిఐ శ్రీను, స్థానిక ఎస్ఐ సైదులు, ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బెల్లయ్య నాయక్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్,10జూలై,ప్రభాతవార్త:

గత రెండు రోజుల క్రితం వివిధ కార్పోరేషన్‌లకు చైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తెలంగాణ ట్రైకార్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ తెజావత్ బెల్లయ్య నాయక్‌కు బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భూక్యా రాజు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బెల్లయ్య నాయక్ ఇలాంటి పదవులు ఎంతో మరెన్నో అధిరోహించాలని కోరారు. అభినందించినవారిలో కాంగ్రెస్ నాయకులు భూక్యా అశోక్ నాయక్, అజ్మీర ప్రభాకర్‌నాయక్, సురేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షను తక్షణమే వాయిదా వేయాలి

**-బీఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ఆవేదన**

తుంగతుర్తి, జూలై 10 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా డీఎస్సీని వెంటనే వాయిదా వేయాలని బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ వరుస పోటీ పరీక్షల నేపథ్యంలో ప్రిపరేషన్‌కు తగిన సమయం ఇవ్వకుండా నిర్వహించడం న్యాయం కాదని ఆయన అన్నారు. వరుస పోటీ పరీక్షలు ఉన్నందున వారు దేనికి ప్రిపేర్ కావాలో అర్థం కావట్లేదని దాంతో అభ్యర్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అధికారంలోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని మెగా డీఎస్సీ వేసా_మని, ఈరోజు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరితో పంతానికి పోకుండా అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**డీఈవో బిక్షపతి**

పెద్దవూర, జూలై 10 ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో బిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని కెజిబీవీ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. విద్యార్థుల తరగతిగదికి వెళ్లి విద్యార్థులు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నాణ్యమైన భోజనంతో మెను ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు

## సట్టు తిరుమలేశకు గిరిజన నాయకుల సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల బీఆర్ఎసన పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సట్టు తిరుమలేశను బుధవారం పుట్టగూడెం గ్రామానికి చెందిన గిరిజన నాయకులు చేనేత శాలువాతో సత్కరించారు. ప్రత్యేకంగా అభినందించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మొట్టమొదటిసారి బీసీ కులానికి చెందిన వ్యక్తి కావడం సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాడోత్ లక్ష్మణ్ నాయక్, మాడవత్ లక్ష్మణ్ నాయక్, మడోత్ రాములు నాయక్, మడోత్ వెంకట్ నాయక్, మడోత్ దేవుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శిథిల భవనాల గుర్తింపును వేగవంతం చేయండి

**నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి**

**నగర మేయర్ గుండు సుధారాణి**

**టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం**

*పోచమ్మ మైదాన్, జూలై 10, (ప్రభాతవార్త)*



గ్రేటర్ వరంగల్ నగరంలోని శిథిల భవనాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని నగర గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా వరంగల్, హన్మకొండ, కాజీపేట మూడు నగరాల్లోని 66 డివిజన్లలో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలకు గుర్తించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని, రాబోయే 4 నెలల కాలంలో ఎలాంటి సెల్లార్ల నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతకు ముందు తవ్విన ప్రాంతాల్లో పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిల్వ ఉండే అవకాశం గల సెల్లార్‌లో నీటిని బయటికి పంపడానికి వీలుగా మోటార్లు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు (ప్యానల్ బోర్డులు) ఉంటే వాటిని వెంటనే మొదటి అంతస్తులో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

**అనుమతులు లేని లేఔట్లను గుర్తించాలి**

గ్రేటర్ వరంగల్ నగర శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా లేఔట్లు చేయడానికి వీలు లేదని, అలాంటి వాటిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగానికి వచ్చే గ్రీవెన్స్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, ఐటి మేనేజర్ రమేష్, టిపిఎస్‌లు, టిపిబిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా**

*వరంగల్ ప్రతినిధి, (ప్రభాతవార్త) :*



రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వరంగల్ బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌లో పిలుపు సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వరంగల్ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. అనంతరం వరంగల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కానీ, ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. వరి క్వింటాకు రూ.500 బోనస్, డిసెంబర్ 9వ తేదీలోపు రూ.2 లక్షల రుణమాఫీ, రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15వేల రైతు భరోసా, అన్ని పంటలకు మద్దతు ధరకు కొనుగోలు, పంటల బీమా, రైతు కమిషన్ ఏర్పాటు, ప్రతి ఎకరాకు సాగునీరు తదితర హామీలు ఇచ్చిందని తెలిపారు. ఇందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లోనే అమలు చేస్తామని పదేపదే చెప్పారు. కానీ, గడువు పూర్తయిన హామీల అమలులో విఫలం చెందారని విమర్శించారు. కాంగ్రెస్ పాలన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదికిగానే ఉందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఒక కుటుంబ పాలన పోయి, మరో కుటుంబ పాలన వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి, పరకాల అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి పగడాల కాళీప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్‌రెడ్డి, రత్నం సతీష్, పార్లమెంట్ కో కన్వీనర్ అల్లం నాగారాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

*(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ:*



గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వారికి కావలసిన ప్రోత్సహకాలు, ప్రభుత్వం అందిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుదవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శక్తిపై డిఆర్‌డిఎ మెప్మా వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖల అధికారులతో మహిళా శక్తిపై ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం 133 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు మీసేవా కేంద్రాలు, డైరీ ఫామ్‌లు పెట్టిస్తామని మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయని వివరించారు. మీరు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి ఎక్కువ నిధులను పొంది మీ యొక్క యూనిట్లపై ఖర్చు పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మీ ఆలోచన వివరించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో కమిటీల ద్వారా వారి అభిప్రాయాలను తెలియజేస్తే దానికి అనుగుణంగా జిల్లా స్థాయిలో చర్చించి అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా ప్రతిపాదికన మీరు యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా 14 పతకాలు ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమాలు సమన్వయం చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి కింద మీరు తయారు చేసే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉండాలని అన్నారు. మీరు ఇచ్చిన టార్గెట్‌ను చేరుకోవాలని వారం రోజుల్లో యూనిట్లు ఎంపిక చేయాలని యూనిట్లకు ఎంపికైన వారికి ట్రేనింగ్ ఇచ్చిన వారిని సమర్ధులుగా తయారు చేయాలని అన్నారు. కొత్త యూనిట్లు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్‌డివోపిడీ నాగపద్మజ, ఎడ్డియం శ్రీనివాస్,పవు సంవర్ధక శాఖ డీడీ శ్రీనివాస్, మెప్మా, అధికారి రజిని రాణి, వ్యవసాయ శాఖ అధికారి దామోదర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ డీజీపీగా జితేందర్

*(ప్రభాతవార్త)ప్రతినిధి- హన్మకొండ:*

రాష్ట్ర కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ రవిగుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసింది. 1992 ఐపిఎస్ బ్యాచ్ అధికారి అయిన జితేందర్ నిర్మల్ ఏఎస్పీగా, బెల్లంపల్లి అదనపు ఎస్పీగా, మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా, విశాఖ రేంజ్ డీఐజీగా పని చేశారని ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు.



## నేడు నీటి సరఫరా బంద్

*పోచమ్మ మైదాన్, జూలై 10, (ప్రభాతవార్త)*

హన్మకొండ పరిధి ఎన్‌జిఓస్ కాలనీ వద్ద మిషన్ భగీరథకు చెందిన వాల్వ్ దెబ్బ తిన్న క్రమంలో మరమ్మతు పనులు కొనసాగుతున్నందున్న గురువారం ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, నగర ప్రజలు సహకరించాలని బల్దియా ఇఇ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ పరిధిలోని బాలసముద్రం శ్రీనివాస కాలనీ అడ్వకేట్స్ కాలనీ ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరా జరగదని ప్రజలు గమనించాలని ఈఈ కోరారు.

## హనుమకొండ డిఇఓగా వాసంతి

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 10, (ప్రభాత వార్త):*



హనుమకొండ జిల్లా విద్యా శాఖ అధికారిగా వరంగల్ డిఈఓ డి.వాసంతి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హనుమ కొండ డిఈఓగా వాసంతికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డిఇఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అబ్దుల్ హై దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. వాసంతి గతంలో కూడా హనుకొండ జిల్లా విద్యాశాఖ అధికారాలు నిర్వహించిన దృష్ట్యా ప్రభుత్వం ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు.

## ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా నిర్మల

**బాధ్యతల స్వీకరణ**

*వరంగల్ ప్రతినిధి, (ప్రభాతవార్త) :*



ఆసియాలోని పెద్ద మార్కెట్ అయినా వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పోలెపాల నిర్మల నియమితులయ్యారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సంగయ్య ఏప్రిల్ 31న రిటైర్ అయ్యారు. ఆ స్థానంలో ఇన్‌చార్జ్‌గా కార్యదర్శిగా జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి బాధ్య తలు అప్పగించారు. తాజాగా ఆ స్థానంలో నిర్మలకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిర్మల గతంలో ఆరు నెలలు ఇక్కడ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా పని చేసిన అనుభవం కూడా ఉంది. కాగా, ఇప్పటి వరకు మార్కెట్‌కు చైర్మన్ లేక పోవడంతో పాటు ఇన్ని రోజులు ఇన్‌చార్జ్ కార్యదర్శితో నడిపించారు. మార్కెట్‌లో ఉన్న పలు సమస్యలను త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. అలాగే త్వరలో మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కూడా నియమిస్తారని గుసగుసలు వినపడుతున్నాయి.

## పథకాల అమలుకు ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ సత్య శారదా**

*వరంగల్ ప్రతినిధి, (ప్రభాతవార్త) :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల పురోగతి, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, సీజనల్ వ్యాధులు, మహిళా శక్తి క్యాంటీన్, ప్రజాపాలన తప్పుల సవరణ, ఇతర అభివృద్ధి పనుల పురో గతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యం 25.58 లక్షలు కాగా, ఇప్పటి వరకు 45 శాతం సాధించామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల సవరణను వేగవంతంగా సరిదిద్దా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఆర్‌డీఓ కౌసల్యదేవి, తదితరులు పాల్గొన్నారు.



# ఆరుబయటే వంటలు

**-అసంపూర్తిగా వంట గదులు**
**-గ్యాస్ అమలు కాక అవస్థలు**
**-వంట గదుల నిర్మాణానికి ముందుకు రాని కాంట్రాక్టర్లు**
**-బకాయి బిల్లుల చెల్లింపుకు డిమాండ్**

ప్రభాతవార్త, సూర్యాపేట:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం పెంచేందుకు మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందజేస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మౌలిక సదుపాయాలను, పక్క భవనాల నిర్మాణము చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఒకవైపు కేంద్ర ప్రభుత్వము, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ విద్యార్థులు సంఖ్య, హాజరు శాతాన్ని పెంచుతున్నారు. మధ్యాహ్నం భోజనం పథక అమలకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వంటశాలలు లేకపోవడంతో పాఠశాలల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళా సంఘాలకు భోజన పథక నిర్వహణ బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసింది. వంట శాలలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో పలు ఏజెన్సీలు ఇళ్లలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసుకొని తీసుకొస్తున్నారు. భోజన సమయానికి పాఠశాలలకు భోజనాన్ని తెచ్చి పిల్లలకు వడ్డిస్తున్నారు. వంట గదులు లేకపోవడమే ఎందుకు కారణంగా చెప్పవచ్చు. పాఠశాలల ఆవరణలో భోజనం





తయారు చేయాలంటే ఏజెన్సీల మహిళలు ముందుకు రావడం లేదు. భోజనం తయారీకి సంబంధించి సామాగ్రిని భద్రపరచాలంటే వంట గదులు లేకపోవడంతో ఇళ్లలో, పాఠశాలల్లో భద్రపరచాల్సిన పరిస్థితి నెలకొంది. నెలవారీగా బిల్లులు చెల్లించకపోవడం కూడా ఏజెన్సీల మహిళలకు ఇబ్బందులను కలిగిస్తుంది. నాలుగైదు మాసాలకోసారి బిల్లులు చెల్లిస్తున్నారు. కొన్ని తరగతులకు రాష్ట్ర ప్రభుత్వం, మరి కొన్ని తరగతులకు కేంద్ర ప్రభుత్వము మధ్యాహ్న భోజన పథక బిల్లులు మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. సగరు బిల్లులు నెలవారీగా ఇవ్వకపోవడంతో భోజన పతకం నిర్వహణ భారంగా పరిణమించిందని మహిళలు వాపోతున్నారు. ఆరుబయట వంటలు తయారు చేస్తుండడంతో చెత్త, చదారము పడుతుండడంతో ప్రభుత్వము పరిస్థితిని అర్థం చేసుకొని వంటగదులను నిర్మించాలని నిర్ణయించింది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో ప్రబుత్వ పాఠశాలల్లో వంట గదుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ప్రారంభంలో రూ.75వేలతో ఒక గదిని నిర్మించాలని నిర్ణయించారు. ప్రభుత్వము మంజూరు చేసిన పైకం సరిపోకపోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాక వంట గదిలో నిర్మాణము రాకపోవడంతో నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేసి వెళ్లారు. నాటి నుండి వంట గదిలో అసంపూర్తిగానే ఉన్నాయి. ఆ తర్వాత వంట గదుల నిర్మాణానికి ప్రభుత్వము నిధులను పెంచినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగలేదు. దీంతో నేటికీ మధ్యాహ్న భోజన పథక నిర్వహణ ఏజెన్సీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 472 ప్రాథమిక పాఠశాలల్లో 86 పాఠశాలల్లో వంట గదులు లేవు. 360 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. 26 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయి. 66 ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు పాఠశాలల్లో వంట గదిలో నిర్మాణము చేపట్టలేదు. 58 పాఠశాలల్లో పనులు పూర్తికాగా రెండు పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. ఉన్నత పాఠశాలలు 154 ఉండగా 15 చోట్ల వంట గదులు లేవు. 127 పాఠశాలల్లో వంట గదిలో నిర్మాణము పూర్తికాగా 12 పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి. నల్లగొండ జిల్లాలో 877 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 413 చోట్ల వంట గదులు లేవు. 414 పాఠశాలల్లో వంట గదులు పూర్తికాగా 50 చోట్ల పురోగతిలో ఉన్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలలో 208 ఉండగా 45 చోట్ల వంట గదులు లేవు. 153 పాఠశాలల్లో వంట గదులు పూర్తికాగా ప్రతి చోట్ల ప్రగతిలో ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 175 ఉన్నత పాఠశాలలు ఉండగా 83 చోట్ల వంట గదులు లేవు. 81 పాఠశాలల్లో వంటగదిలు నిర్మించగా 11 చోట్ల పనులు ప్రగతిలో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 481 ప్రాథమిక పాఠశాలలో 128 పాఠశాలల్లో వంటగదిలు లేవు. 328 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. 25 పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయి. 68 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఉండగా 8 పాఠశాలల్లో వంట గదులు లేవు. 58 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. రెండు చోట్ల పనులు ప్రగతిలో ఉన్నాయి. 163 ఉన్నత పాఠశాలలు ఉండగా 15 పాఠశాలలో వంట గదులు లేవు. 140 పాఠశాలల్లో వంటగదిల నిర్మాణము పూర్తిగా 8 పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయి. వంట గదిలో లేకపోవడం, గ్యాస్ సరఫరా చేయకపోవడంతో కట్టెల పొయ్యిల మీదనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేస్తున్నారు. వర్షాకాలము మధ్యాహ్న భోజనము తయారు చేయాలంటే తీవ్ర సమస్యగా మారింది. పలు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన తయారీకి రేకుల షెడ్లను నిర్మించినప్పటికీ ఈదురు గాలులకు పలుచోట్ల రేకులు లేచిపడ్డాయి. దీంతో తిరిగి పాఠశాలల ఆవరణలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వంట గదులు లేని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోకపోతే మధ్యాహ్నం భోజనం పథకం అమలుకు ఎవరు ముందుకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ఠ పరచాలని ప్రభుత్వము ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో వంట గదుల నిర్మాణ విషయంలో కూడా దృష్టి సారించాలని,

ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా బకాయి పడ్డ మధ్యాహ్న భోజన పథక బిల్లులను మంజూరు చేయాలని ఏజెన్సీల మహిళలు డిమాండ్ చేస్తున్నారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బకాయి పడ్డ బిల్లులను మంజూరు చేయాలని కోరుతున్నారు.

# బాధితుల ఫిర్యాదులపట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలి

**విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ శరత్ చంద్రపవర్**

గట్టుప్పల/మర్రిగూడ, 10జులై, ప్రభాతవార్త:
ఆపత్కాలంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదిదారలపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ అన్నారు. బధవారం మునుగోడు నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్‌లను సందర్శించి పోలీసుల విధినిర్వహణలో భాగంగా రికార్డులను పరిశీలించారు. నియోజకవర్గంలోని మునుగోడు , చండూరు, నాంపల్లి, గట్టుప్పల మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లను ఎస్పీ సందర్శించి సిబ్బంది పనితీరు, పరిసరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నేరాలను తగ్గించేందకు కృషి చేయాలని, కేసులను ఎప్పటికపుపడు పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలని



సిఐ, ఎస్ఐలను ఆదేశించారు. ప్రతి రోజు రోడునడ ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దొంగదనాలు, దొమ్మీలు జరుగకుండా పగలు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్లలో ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహకులకు అవగాహన పెంచాలని అన్నారు. ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా అక్రమ గంజాయి, పిడిఎస్ రైస్ , జూదం లాంటి కార్యకలాపాలపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలన్నారు. బ్లూకోర్ట్సు , పెట్రో మొబైల్ సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పని చేయాలని , సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేవిదంగా డ్యూటీలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట దేవరకొండ డిఎస్పీ గిరిధర్, చండూరు సిఐ వెంకటయ్య, నాంపల్లి సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు సురేష్, కె. రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, గుత్తా వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, లచ్చిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది శంకర్‌రెడ్డి, నరేందర్, సత్యం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి**

నిడమనూరు, జూలై 10, ప్రభాతవార్తః



విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను అయన సందర్శించి అమ్మ అదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని అమ్మ అదర్శ పనులు తొందరగా పని చేయాలని సూచించారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నిడమనూరు, జూలై 10, ప్రభాతవార్తః
మండలంలోని గుంటిపల్లి గ్రామంలో నాగార్జుసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. బుధవారం మండలంలోని గుంటిపల్లి గ్రామంలో హిమాచల్ ఇంప్రకన్ లిమిటెడ్ వారి అర్థిక సహాయంతో 20 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేరెడ్డి కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగసాయిరెడ్డి, శివ మారయ్య, అంకతి వెంకటరమణ, రూపాని కృష్ణయ్య, యాకుబ్, సైదాచారి, మల్లేష్, యాదగిరి, యల్లయ్య, వెంకట్‌రెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, బొల్లం బాలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యం తదితరులు ఉన్నారు.